



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com




ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 62 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- గురువారం - 22 - మే - 2025

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ పై ప్రధాని మోదీ ఏమన్నారంటే...!

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి



2

మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి

భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర ప్రభుత్వం

2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తామన్న అమిత్ షా

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

- ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా
- ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం



2

- యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం

## కాళేశ్వరం నోటీసులు

### కేసీఆర్ బండారం బయటపెడతానన్న ఈటల రాజేందర్



2

కాళేశ్వరం విచారణ నోటీసులపై మాజీ మంత్రి ఈటల ఘాటు వ్యాఖ్యలు

నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్న ఈటల రాజేందర్

కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని ప్రకటన

## ఉత్తమ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




2

- కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయిన హెలికాప్టర్
- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశం

# పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం విఫలమయింది..

- ప్రధానికి అండగా ఉండాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు: రేవంత్ రెడ్డి
- అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం తలొగ్గిందని విమర్శ
- ఒక గొప్ప అవకాశాన్ని భారత్ కోల్పోయిందని వ్యాఖ్య



వివరాలు 2లో..

హైదరాబాద్, : దాయాది దేశం పాకిస్థాన్‌కు తగిన రీతిలో గుణపాఠం చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, పాకిస్థాన్ విషయంలో కీలక అవకాశాలను కేంద్రం

## తిరువూరు కౌన్సిలర్లను అభినందించిన వైఎస్ జగన్



2

- వైఎస్ జగన్‌ని కలిసిన తిరువూరు కౌన్సిలర్లు
- తమపై టీడీపీ నేతల దాడి, దౌర్జన్యం వివరించిన కౌన్సిలర్లు
- కూటమి సర్కార్ అరాచకాలను ధీటుగా ఎదుర్కొందామన్న వైఎస్ జగన్
- చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుంది
- టీడీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా నిలిచినందుకు అభినందనలు

తాడేపల్లి:వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరువూరు కౌన్సిలర్లు బుధవారం కలిశారు. తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా తమపై టీడీపీ నాయకుల దాడి,

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు: షర్మిల

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన వైఎస్ షర్మిల
- కార్మికులను తొలగిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- కేంద్రం కుట్రపూరితంగా ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని ఆరోపణ
- రూ.11 వేల కోట్ల సాయం పేరుతో మోసం జరిగిందని విమర్శ
- రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపై తీవ్ర అసంతృప్తి



వివరాలు 2లో..

- అదానీ కోసమే స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజం

అమరావతి,: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ

# కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

- కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు
- ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం



వివరాలు 2లో..

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు

## కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్

- కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా... ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు: పవన్ కల్యాణ్
- ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం
- రాజకీయాలకు అతీతంగా సాయం చేసిన కర్ణాటకకు కృతజ్ఞతలు తెలిపిన పవన్





వివరాలు 2లో..

అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు

## భయపెట్టి పాలించాలనుకుంటున్నారు... మద్యం కుంభకోణం జరగలేదు: మిథున్ రెడ్డి



2లో

- ఏపీలో అరాచక పాలన సాగుతోందన్న ఎంపీ మిథున్ రెడ్డి
- ఇంటింటికీ రేషన్ వాహనాల రద్దు సరికాదని వ్యాఖ్య
- సంక్షేమ పథకాలు ఆపారని ఆగ్రహం

## బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా



టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్

మృతిచెందిన నేత బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ

ఉండవల్లి నివాసంలో బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ భేటీ

హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

ఆర్థిక సాయంతో పాటు, ఇంటి తాకట్టు విడిపిస్తానని లోకేశ్ హామీ

అమరావతి,: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే

## ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే లబ్ధిదారులను గుర్తించి ఫోటో క్యాప్చరింగ్ నమోదు





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 21) : కేశంపేట గ్రామంలోబుధవారం ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారి ఫోటో క్యాప్చరింగ్ చేస్తున్న సెక్రటరీ విద్యావతి నాయకురాలు జూలపల్లి అనసూయమ్మ మాట్లాడుతూ.. ఇండ్లు లేని పేదోళ్లు ఎలాంటి అపోహాలకు గురి కావద్దని ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇండ్లు లేని పేదలను గుర్తించి సెల్ ఫోన్ లో ఫోటోతో క్యాప్చరింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్లలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.



మంచాల,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 21: అతిపిన్న వయసులో ప్రధాన మంత్రి పీఠం అధిష్టించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు సాంకేతికతను జోడించిన ఆధునిక భారత స్వాప్నికుడని, సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనేనని అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత, దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆయన సేవలను కొనియాడారు . బుధవారం రోజున రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వ్ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, పల్లాటి జయానంద్, ఎండి వాజీద్, గుడ్డిమల్లచంద్రయ్య,మార సురేష్, కందకట్ల జైపాల్ రెడ్డి, బూరుగు ఐలేష్, బుట్టి కృష్ణ, తలారి కృష్ణ, మార లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, ఆర్ల శ్రీకాంత్, భాస్కర్, రైనా, పాండాల శ్రీనివాస్, రావుల నాగరాజు, కావలి దర్శన్,జనార్దన్, శ్రీను, అమంచ కృష్ణ, జంగయ్య, బీరుమల్లేష్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 21): భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోనీ ఫరూఖ్ నగర్ బాలికల పాఠశాల వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశం లో సాంకేతిక విప్లవం రావాలని నూతన శకానికి శ్రీకారం చుట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలలో, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,, రఘు నాయక్, జ్బమద్ ఖాన్,అందే మోహన్,సాయి వంశీ, హరినాథ్ రెడ్డి, ఇబ్రహీం,మురళి మోహన్, కొప్పునూరి ప్రవీణ్,రాజేష్ గౌడ్,ఖదీర్, మాధవులు,అర్జున్, సీతారాం,నవీన్,ఖదీర్,మంగ అశోక్, నీరటి వాసు, మన్నే రవి, రాజు,గంగమోని సత్తయ్య, సాయి కుమార్ ,శేకర్అప్ప ,రవితేజ,ముబారక్ అలీ ఖాన్,బచ్చలి నరేష్, విగ్నేష్ రెడ్డి, శంకర్, మహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టం తీర్చిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేసిన తొమ్మిది రేకుల గ్రామస్తులు



"షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 21): కేశంపేట్ మండల పరిధిలో తొమ్మిది రేకుల గ్రామంలో త్రాగు నీటి సమస్య ఏర్పడడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ సెక్రెటరీ అవినాష్ గౌడ్,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి తో తెలుపగా, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే సొంత నిధులతో 70 వేల రూపాయలతో నూతనబోరు మోటార్,ఇప్పించారు.బుధవారం మోటార్ అమర్చగా నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి ఇక నీటి కష్టాలు తప్పినట్టేనని ఎమ్మెల్యేకు, కరుణాకర్ రెడ్డికి, పంచాయతీ కార్యదర్శిలకు సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించినందుకుహర్ష వ్యక్తం చేస్తూ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో లాలమోని చంద్రయ్య,గుత్తి శేఖర్,చాకలి నీరంజన్,గుత్తి చంద్రయ్య,పోగుల నర్సంలు,కుమ్మరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లోనే పేదోళ్లకే ఇండ్లు కల సహకారం

## నిర్దవేల్లి గ్రామంలో 38 మది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 21): పేదలకు సొంత ఇల్లు గత తొమ్మిదేళ్లుగా కలగానే మారింది.. ఇందిరమ్మ రాజ్యం లోనే పేదోళ్లకే ఇండ్లు కల సహకారం అవుతుంది అని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కొత్త శ్రీశైలం అన్నారు. కేశంపేట్ మండలం పరిధిలోని నిర్దవేల్లి గ్రామంలో మొత్తం 38 మది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మజురు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల ఆపద్బాంధవుడు నిత్యకృషివలుడు పేద వాళ్ళ కష్టం తెలిసిన మంచి వ్యక్తిత్వం గాల వ్యక్తి కావున నేడు రాష్ట్రం ఎంత అప్పుల్లో ఉన్న పేదోడి స్వంత ఇంటి కల సహకారం చేసేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక కృషితో . సొంత ఇల్లు లేని పేదలకు ఇల్లు కల నెరవేర్చడానికి బుధవారం నిర్దవేల్లి గ్రామంలో మొత్తం 38 మది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మజురు చేయడం జరిగింది స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు గ్రామ ప్రజలు లబ్ధిదారులు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పేదల ముఖాలలో చిరునవ్వులు చూడటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్,మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు , భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు కొత్త శ్రీశైలం, వెంకట్ రెడ్డి ,మాజీ డిప్యూటీ సర్పంచ్ కాజా పాషా, బడక్క మల్లయ్య,రాజేందర్ ముత్యాల్ , ఆకుల రామకృష్ణ,మునూరు శ్రీను, షాబుద్దీన్, మోబిన్, తరుణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు పట్నం అరుణ ,గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.

# నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల

### ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే21: చింతపల్లి మండలంలోని తీదేడు, నెల్వాలపల్లి, ఉప్పరి పల్లి, తిర్మలాపూర్ గ్రామాలలో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా



నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే తండాల్లో, గూడేల్లో, మారుమూల పల్లెల్లో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నెల్వాల పల్లి గ్రామం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముచ్చటించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. గత పాలకులు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నాంఅన్నారు. అనంతరం మండలంలోని పలు వివాహా శుభకార్యాలలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళను పెళ్లి చేసుకుంటానని నిరాకరించాడని వ్యక్తిపై కేసు నమోదు

### రిమాండ్ కు తరలింపు.


ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 21: ఓమహిళ తనను ఆదిభట్ల గ్రామ పరిధిలో ఉన్న టిసిఎస్ కంపెనీలో పనిచేసే ఓ వ్యక్తి తనను నమ్మించి పెళ్లి చేసుకుంటారని మోసం చేసి నిరాకరించాడని ఓ మహిళ ఫిర్యాదు చేసిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత్లావత్ సంజీవ తండ్రి సేవ్యా, వయసు 27 సం ఆమన్ గల్ కు చెందినటువంటి వ్యక్తి 2022 నుంచి ఒక మహిళను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆ మహిళను శారీరకంగా వాడుకొని, ఆ తర్వాత ఆమెకు గర్భంరాగా, అగర్భంను అబార్షన్ చేయించి, పెళ్లి చేసుకుంటానికి నమ్మించి నిరాకరించాడని మహిళ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసింది. పిర్యాదు పై కేసు నమోదు చేసిన అదిబట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి విచారణ చేసి బుధవారం తేదీ 21నాడు నేరస్తున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## గంటవారి పెండ్లి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతి మే 21: ఇబ్రహీంపట్నం బాలాజీ గార్డెన్ లో మంచాల మండలం బండ లేమూర్ గ్రామానికి చెందిన గంట శ్రీనివాస్ ముదిరాజ్ కుమార్తె పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీలు కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, వెదిరే మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతుల అశోక్ వర్ధన్ గౌడ్ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ మాధగోని జంగయ్య గౌడ్, కావాలి రమేష్ ముదిరాజ్,మంచాల మండలం వైయస్.అర్.యువ.సేన నాయకుడు లొంగరి యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు సింగారం కుమార్.కొంకణి.విజయ్.తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతంలోకి వెళ్లి.. అడవుల్లో ఒరిగి




అమరావతి, హైదరాబాద్‌బీ ఈనాడు డిజిటల్ శ్రీకాకుళంబీ న్యూస్‌టుడే, కోటబొమ్మాళి, టెక్కలి, హనుమకొండ అర్బన్: తుపాకీ గొట్టం ద్వారా సమాజంలో మార్పు తెచ్చేందుకు అడవుల బాటపట్టిన పాతికేళ్ల యువకుడు... సుదీర్ఘ ప్రస్థానంలో తాను చేరిన సంస్థకే దళపతిగా ఎదిగారు. తన సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో ముందుకు సాగుతూ అదే అడవుల్లో నేలకొరిగారు. అతనే మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేటలో ఆయన 1955లో జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. తల్లి లక్ష్మీనారాయణమ్మ గృహిణి. ఇద్దరూ కన్నుమూశారు. ఆయనకు సోదరుడు, ఇద్దరు అక్కచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలో, పదో తరగతి వరకు నౌపడలో చదివారు. టెక్కలి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ పూర్తిచేశారు. డిగ్రీలో బీఏ మొదటి సంవత్సరం చదివాక వరంగల్ ఆర్‌ఈసీలో బీటెక్ ఇంజినీరింగ్ సీటు రావడంతో వెళ్లారు.

జైలు నుంచి విడుదలై అజ్ఞాతంలోకి...

ఆర్‌ఈసీలో చదివే సమయంలో కేశవరావు రాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎస్‌యూ) కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవారు. అప్పట్లో ఆర్ఎస్‌యూ, ఏబీవీపీల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగేవి. వీటిల్లో బీటెక్ విద్యార్థి జాన్ హత్యకు గురయ్యారు. ఈ ఘటనలో కేశవరావుపై హత్య కేసు నమోదవడంతో పోలీసులు అరెస్టు చేసి, జైలుకు తరలించారు. అతనిపై నమోదైన తొలి కేసు ఇదే. 1980లో బెయిల్‌పై విడుదలైన కేశవరావు ఆ వెంటనే అజ్ఞాతంలోకి వెళ్లారు. విశాఖ మన్యం ప్రాంతంలో సీహెచ్.రాజ్‌కుమార్ అనే పీడబ్ల్యూజీ కార్యకర్తతో కలిసి పనిచేశారు. 1983-85 మధ్య విశాఖ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపికైన కేశవరావు... ఏడాది తిరగకముందే జిల్లా కమిటీ కార్యదర్శి స్థాయికి ఎదిగారు. అప్పటి తూర్పు డివిజన్ అటవీ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మహారాష్ట్ర గడ్చిరోలికి చెందిన ఎల్‌వోఎస్ కమాండర్ శారదను 1990లో వివాహం చేసుకున్నారు. తర్వాత 2010లో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

పశువుల కాపరి రూపంలో తమ్ముడి పెళ్లికి

స్వగ్రామంలో కేశవరావు ఇంటికి తాళం వేశారు. కుటుంబ సభ్యులంతా విశాఖ, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. 1980లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన కేశవరావు... చాలాకాలంపాటు సొంతూరు వెళ్లలేదు. 1993 జూన్‌లో ఆయన సోదరుడి వివాహం జరిగింది. దీనికి కేశవరావు హాజరయ్యే అవకాశముందని భావించిన పోలీసులు గ్రామం చుట్టూ పెద్ద ఎత్తున మోహరించారు. వారి కళ్లుగప్పి పశువుల కాపరి రూపంలో ఆయన ఈ వివాహానికి వచ్చారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఆ తర్వాత ఇప్పటివరకు జియ్యన్నపేటకు రాలేదు. కుమారుడు ఇంటికి రావడంలేదనే బెంగతో కేశవరావు తండ్రి 1997 జనవరి 23న మృతి చెందారు.

ఎల్‌టీటీఈ శిక్షణలో వ్యూహాల ఔపోసన

కొండపల్లి సీతారామయ్య నేతృత్వంలో 1980లో ఏర్పాటైన సీపీఐ(ఎంఎల్)- పీపుల్స్‌వార్‌లో కేశవరావు కీలకంగా వ్యవహరించారు. పార్టీలో 1995లో సబ్ కమిటీ ఆఫ్ మిలటరీ ఎఫైర్స్‌కు ఇన్‌ఛార్జీగా బాధ్యతలు చేపట్టిన కేశవరావు... సెంట్రల్ మిలటరీ కమిషన్ చీఫ్‌గా ఎదిగారు. అప్పట్లో అంతర్జాతీయ సంస్థలతో సంబంధాలను ఏర్పర్చుకోవడం ద్వారా మిలిటరీ యుద్ధ వ్యూహాలను ఆకళింపు చేసుకోవాలని పీపుల్స్‌వార్ పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. ఇందుకోసం అగ్రనేతలు గణపతి, కేశవరావు, కిషన్‌జీ, సోనుదాదా, సంగ్రామ్ తదితరులను ఎంపిక చేశారు. 1987 ప్రాంతంలో శ్రీలంక నుంచి వచ్చిన ఎల్‌టీటీఈ బృందం బస్తర్ అడవుల్లో వీరికి... అంబుష్ దాడులు నిర్వహించడం, జిలిటిన్లు ప్రయోగించడంలో శిక్షణ ఇచ్చింది. మిగిలిన వారితో పోల్చితే ఈ వ్యూహాల్లో కేశవరావు రాటుదేలడంతో మిలిటరీ వ్యవహారాల బాధ్యతను ఆయనకే అప్పగించారు. జర్మనీ, పెరూ, తుర్కియే సహా అనేక దేశాల్లో పర్యటించిన కేశవరావు... అక్కడి వామపక్ష తీవ్రవాద గ్రూపుల మిలటరీ కార్యకలాపాలను అధ్యయనం చేసొచ్చి భారత్‌లో అమలు చేశారు.

మావోయిస్టు పార్టీకి రెండో ప్రధాన కార్యదర్శి...

దక్షిణ భారతంలో పట్టున్న పీపుల్స్‌వార్ గ్రూపు, ఉత్తరాదిలో కీలకంగా వ్యవహరించిన మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ), మరికొన్ని విప్లవ గ్రూపులు విలీనమై.. 2004లో సీపీఐ (మావోయిస్టు)గా అవతరించింది. అంతకుముందు 1993లో పీపుల్స్‌వార్ కార్యదర్శిగా కొండపల్లి సీతారామయ్యను తొలగించాక... ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి 2004 వరకూ కార్యదర్శిగా కొనసాగారు. మావోయిస్టు పార్టీ ఏర్పడ్డాక 2004 నుంచి 2018 వరకు తొలి ప్రధాన కార్యదర్శిగా గణపతే వ్యవహరించారు. ఆ సమయంలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్ బాధ్యతలను కేశవరావు నిర్వర్తించారు. గెరిల్లా యుద్ధ వ్యూహాలను రచించి, అమలు చేయడంతోపాటు ఆయుధాల కొనుగోలు, సరఫరాలాంటి వ్యవహారాలను పర్యవేక్షించేవారు. బాంబుల వినియోగంలో దిట్టగా ఆయనకు పేరుంది. ముఖ్యంగా మావోయిస్టులు ఎక్కువగా వాడే ఐఈడీల వినియోగంలో నేర్పరిగా గుర్తింపు పొందారు. గణపతి వయోభారంతో రాజీనామా చేశాక 2018లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా కేశవరావు బాధ్యతలు చేపట్టారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భావం తర్వాత దానికి రెండో ప్రధాన కార్యదర్శి ఆయనే. అంతకు ముందు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పనిచేశారు.

రూ.2.02 కోట్ల రివార్డు!

తెలుగు రాష్ట్రాల్లోని సీలేరు, చింతపల్లి, కేడీపేట, పర్వతగిరి, జీకే వీధి, మందస, కొయ్యూరు, బత్తిలి, తిరుమల తదితర ఠాణాల్లో ఆయనపై 16కు పైగా కేసులున్నాయి. దేశవ్యాప్తంగా చూస్తే ఈ కేసుల సంఖ్య లెక్కకు మించి. జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు సైతం మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్న కేశవరావుపై... ఎన్ఐఏతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్ తదితర రాష్ట్రాల ప్రభుత్వాలు రివార్డులను ప్రకటించాయి. మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్(సీఎంసీ) కార్యదర్శి హోదాలో పలు కీలక మిలిటరీ ఆపరేషన్లు నిర్వహించిన నేపథ్యంలో ఆయనపై రివార్డులు పెరుగుతూ పోయాయి. అలా బుధవారం మరణించే నాటికి ఆయనపై రూ.2.02 కోట్ల రివార్డు ఉండటం గమనార్హం.

ఎన్నో మారు పేర్లు: సొంత పేరు నంబాల కేశవరావు అయినప్పటికీ ఆయన... బస్వరాజ్, గంగన్న, ప్రకాశ్, కృష్ణ, విజయ్, ఉమేశ్, కేశవ్, ఉమేశ్, బీఆర్, దారపు నరసింహారెడ్డి, నర్సింహ అనే పేర్లతో కొనసాగారు. చంద్రబాబుపై బాంబు దాడి మొదలు... బలిమెల ఘటన వరకు..

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు 2003 అక్టోబరు 1న వెళ్తున్న నాటి సీఎం చంద్రబాబుపై అలిపిరి వద్ద క్లైమోర్‌మైన్స్‌తో దాడికి పాల్పడిన ఘటనకు సూత్రధారి కేశవరావే. కూంబింగ్ ఆపరేషన్స్ చేపట్టి బలిమెల రిజర్వాయర్ మీదుగా లాంచీలో తిరుగు ప్రయాణమై వస్తున్న గ్రేహౌండ్స్ కమాండోలపై 2008 జూన్ 28న మావోయిస్టులు దాడి చేశారు. ఈ ఘటనలో 36 మంది కమాండోలు మృతిచెందారు. ఈ దాడి వ్యూహరచన, అమలు బాధ్యతలన్నీ కేశవరావే చూశారు. మావోయిస్టుల చరిత్రలో అతిపెద్ద ఘటనగా చింతల్నార్ దాడి ఘటనను చెబుతారు. బస్వరాజ్ మార్గదర్శకత్వంలో 2010 ఏప్రిల్‌లో దంతేవాడ జిల్లా చింతల్నార్‌లో జరిగిన దాడిలో ఏకంగా 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు చనిపోయారు.

2018 సెప్టెంబరులో అప్పటి అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమను హతమార్చిన ఘటన వెనక ఉన్నది కేశవరావే. మావోయిస్టులకు వ్యతిరేకంగా సల్వాజుడుంను సృష్టించిన కాంగ్రెస్ నేత మహేంద్రకర్మను ఛత్తీస్‌గఢ్‌లోని జీరంఘాటిలో దాడి చేసి అంతమొందించారు. అప్పుడు 27 మందిని మందుపాతరతో పేల్చడంతోపాటు కాల్చి చంపారు. దీనికీ కేశవరావే వ్యూహకర్తగా చెబుతారు.

నా బతుకు నేను బతుకుతా... ప్రజాసేవ చేస్తా!

"కేశవరావు కబడ్డీ ఎక్కువగా ఆడేవారు. వ్యవసాయంపై అభిమానం చూపేవారు. పాఠశాల నుంచి వచ్చాక వ్యవసాయ బావుల నుంచి నీరు తోడేవాళ్లం. జియ్యన్నపేట నుంచి కోటబొమ్మాళి సినిమా హాలుకు నడుచుకుని వెళ్లేవాళ్లం. తండ్రి ఉద్యోగం చేయాలని సూచించినా 'ప్రజాసేవ చేస్తానని.. నా బతుకు నేను బతుకుతానని' చెప్పి వెళ్లిపోయాడు" అంటూ అటవీ శాఖ విశ్రాంత ఉద్యోగి, కేశవరావు స్నేహితుడు కూన రమణమ్మ తెలిపారు.


ఇప్పటికీ పోలీసులకు చిక్కని దళపతి ఫొటో

మావోయిస్టు పార్టీ అగ్రనేతలది సాధారణంగా రహస్య జీవితమే. 1980 దశకంలో పీపుల్స్‌వార్ పార్టీలోకి అడుగుపెట్టిన తర్వాత చాలామంది అగ్రనేతల ఫొటోలు బయటికి రాలేదు. సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక పార్టీ క్యాడర్ వద్ద ఉన్న సెల్‌ఫోన్లలో తీసిన ఫొటోలను నిఘావర్గాలు సేకరిస్తూ ఉండేవి. మావోయిస్టులు లొంగిపోయిన సందర్భాల్లోనూ అవి బహిర్గతమయ్యేవి. మావోయిస్టు పార్టీ చీఫ్‌గా ఉన్న గణపతి ఫొటో సైతం పుష్కరకాలం క్రితం ప్రచురితమైంది. కేశవరావు తాజా చిత్రం మాత్రం ఆయన మరణించే వరకు బహిర్గతం కాలేదు. మావోయిస్టు నేతలు సెల్‌ఫోన్లలో ఫొటోలు తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించేవారని నిఘా వర్గాలు వెల్లడించాయి.

మృతుల్లో కేశవరావు కమాండర్ టిప్పు

మావోయిస్టుల చీఫ్ కేశవరావును ఎన్‌కౌంటర్‌లో హతమార్చే క్రమంలో కేంద్ర బలగాలకు అందిన కచ్చిత సమాచారమే కీలకంగా ఉపకరించినట్లు తెలుస్తోంది. నారాయణపుర్, బీజాపుర్, దంతేవాడ సరిహద్దు అడవుల్లో మావోయిస్టు పార్టీ కంపెనీ(కాయ్)-7 దళాల సంచారంపై పక్కా సమాచారం అందినట్లు తెలుస్తోంది. కాయ్-7 కేశవరావుకు రక్షణ కల్పించే గార్డులతో కూడిన కంపెనీ కావడంతో ఆయన తప్పనిసరిగా ఉంటారని ధ్రువపరుచుకున్నట్లు కనిపిస్తోంది. 40-50 మంది గార్డులతో కూడిన బృందం ఆయనకు రక్షణగా ఉంటుందని నిఘావర్గాల సమాచారం ఆధారంగా పెద్దఎత్తున డీఆర్జీ బలగాలు కూంబింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈనెల 19న కూంబింగ్ ప్రారంభించిన డీఆర్జీ బలగాలు బుధవారం ఉదయం కేశవరావు ఉన్న స్థావరానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో దళపతితోపాటు కాయ్-7 కమాండర్ టిప్పు సైతం మృతిచెందినట్లు గుర్తించారు.

## రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాం: సీఎం చంద్రబాబు



**అమరావతి,:** రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు.

## విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..

### ఎమ్మెల్సీ కీలక వ్యాఖ్యలు..!



**హైదరాబాద్, :** తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం లో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటీ? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగింది? అని నిలదీశారు. మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్ర్యంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా..? కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన అన్నారు.

## దాని వల్లే గుల్జార్ హౌస్ ప్రమాదం..

## నిర్ధారించిన అధికారులు..!








**హైదరాబాద్, :** హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం అందరినీ కలచివేసింది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఓ భవనంలో సంభవించిన ఈ ప్రమాదం నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు అనేక దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రభుత్వం ఇప్పటికే హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక ప్రమాదం జరిగిన వెంటనే క్లూస్, ఫోరెన్సిక్ టీంలు ఘటన స్థలానికి చేరుకుని ఇంటి లోపలికి వెళ్లి విచారణ చేపట్టాయి. భవనంలో ప్రమాదానికి గల అసలు కారణాన్ని నిర్ధారించే ప్రయత్నంలో అధికారులు కీలక వివరాలను కనుగొన్నారు. అధికారుల వివరాల ప్రకారం, గుల్జార్ హౌస్ భవనంలో మొత్తం 14 ఏసీలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఏదో ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ ఒక్కసారిగా పేలినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈ పేలుడు తీవ్రమైన అగ్ని ప్రమాదానికి దారితీసిందని అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు భవనం మొత్తం తునా తునకలైనట్లు వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ టూ అంతస్తులతో నిర్మించిన భవనం మొత్తం ప్రమాదంతో తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడంతస్తుల భవనంలోని వస్తువులు అన్నీ పనికి రాకుండా పోయాయి. గోడలన్నీ పగిలిపోయినట్లుగా, ఫ్లోర్లలో వేడి ప్రభావంతో బీటలు పడినట్లుగా గుర్తించారు. అలాగే టైల్స్, మార్బుల్స్ కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో భవన నిర్మాణ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కంప్రెసర్ పేలుడు ఎంత తీవ్రమైనా, భవనం అంతటి స్థాయిలో ధ్వంసం కావడం వెనుక నిర్మాణంలో లోపాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు. 17 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఇప్పటికే హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి నివేదిక కోరింది.

## కెసిఆర్, హరీష్ రావు, ఈటెలకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చారు. మాజీ సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా జస్టిస్ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. 15 రోజుల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గత ఏడాది నుంచి పిసి ఘోష్ కమిషన్ విచారణ జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై కేంద్ర ప్రభుత్వ సంస్థలు కాగ్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఎ)లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదికలను పిసి ఘోష్ కమిషన్ సున్నితంగా పరిశీలించి వాటిలోని అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని తుది నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సాంకేతిక, ఆర్థిక , విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, కాంట్రాక్టు ఏజెన్సీల నుంచి అఫిడవిట్లు తీసుకుని వాటి ఆధారంగా కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. దాదాపు వెయ్యి పేజీలకు పైగా నివేదికను జస్టిస్ పిసి ఘోష్ రూపొందించారని, ఈనెల మూడో వారంలో తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లుగా సమాచారం ముగ్గురిని పిలవకుండా నివేదిక ఇస్తే చెల్లుబాటు కాదని కమిషన్ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వెళ్లరాదని కమిషన్ యోచించినట్లు సమాచారం.


# ఆలయాలపై కులాధిపత్యం ఇంకెన్నాళ్లు?

'దేవుని ముందు అందరూ మనుషులే. అందరూ సమానులే. కుల ప్రాతిపదికన ఎవరినీ వివక్షకు గురిచేయరాదు' అంటూ చెన్నై హైకోర్టు న్యాయమూర్తి భరత చక్రవర్తి ఒక కేసులో రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. గత ఏప్రిల్‌లోనే మతపరమైన ఒక కేసు విషయంలో తీర్పు వెలువరిస్తూ, కులం మతంలో ఎటువంటి భాగం కాలేదని, ఏ కులం కూడా హిందూ దేవాలయాల మీద యాజమాన్యానికి ప్రత్యేకమైన హక్కులు లేవని, న్యాయమూర్తి భరత చక్రవర్తి స్పష్టం చేశారు. చెన్నైలోని కర్ణీశ్వరర్ తిరుకోయిల్ దేవాలయం ట్రస్ట్ సభ్యులను ఒకే కులం వాళ్లను నియమించాలని, అందుకు భిన్నంగా ప్రభుత్వం అన్ని కూలాలకు అవకాశం కల్పించడానికి బహిరంగ ప్రకటన చేసిందని దాఖలు చేసిన పిటిషన్‌పైన విచారణ జరిపిన న్యాయమూర్తి కులం ప్రాతిపదికన అర్హతలను నిర్ణయించరాదని, ఆ మతానికి చెందిన ఎవరినైనా ఆ బాధ్యతల్లో నియమించవచ్చునని న్యాయమూర్తి చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఇందుకు గాను, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వివేకానంద, ప్రముఖ తమిళ కవి భారతి దాసన్, అదే విధంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యలను ఉదహరించారు. ఆత్మకు కులం, స్త్రీ, పురుష భేదం లేదని వివేకానంద సూక్తిని తన తీర్పులో ఉదహరించారు. అదే విధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 'కులం మానసిక రుగ్మత మాత్రమేనని, దీనికి ఎటువంటి భౌతికపరమైన రూపం లేదని అన్న మాటలను ఇక్కడ పేర్కొన్నారు. అదే విధంగా మరొక కేసులో కూడా భరత చక్రవర్తి సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగం అందించిన శక్తివంతమైన స్ఫూర్తిని జస్టిస్ చక్రవర్తి చాలా బలంగా వినిపించారు. తమిళనాడులోని కుంద్రత్తూర్‌లోని అరుల్‌మిగ్ కామాచ్చి అమ్మన్ దేవాలయం నిర్వహన కోసం ఒక భక్తుడు విరాళం ఇవ్వడానికి ముందుకు వస్తే, ఆ దేవాలయం నిర్వాహకులు ఆయన అంటరాని కులానికి చెందిన వాడనే కారణంతో తీసుకోవడానికి నిరాకరించారు. ఇది చాలా విచిత్రంగా ఉంది. కానీ ఇది నిజం. ఇది కోర్టు వరకు చేరింది. ఈ విషయం హైకోర్టు జస్టిస్ భరత్ చక్రవర్తి స్పందిస్తూ 'ఈ దేశంలో వివిధ రూపాల్లో అంటరాని తనం కొనసాగుతున్నది. ఒక నిమ్న కులానికి చెందిన వ్యక్తి నుంచి విరాళం తీసుకోవడానికి నిరాకరించడమంటే ఇది కూడా అంటరాని తనాన్ని పాటించడమే. ఇది రాజ్యాంగంలో ఆర్టికల్ 17ను ఉల్లంఘించడమే' అంటూ రాజ్యాంగ విశిష్టతను, సర్వమానవ సమానతను జస్టిస్ చక్రవర్తి చాటి చెప్పారు. ఈ రెండు తీర్పులు ఈ దేశంలో హిందూ మతంలో ఉన్న అమానవీయ ధోరణులను బయటపెడుతున్నాయి. దేశంలోని చాలా చోట్ల ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. గతంలో తెలంగాణలోని ఖమ్మం జిల్లాలోని ఒక గ్రామంలో ఎస్‌సి కులానికి చెందిన ఒక వ్యక్తి అందరితోపాటు గ్రామంలోని దేవాలయం నిర్మాణం కోసం కృషి చేశారు. అయితే ఆ దేవాలయం ప్రారంభోత్సవ సమయంలో ఆయనను దేవాలయంలోనికి రానివ్వలేదు. అదే విధంగా ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఆయన పేరును తొలగించారు. అయితే కొంత మంది హిందూ ధర్మ పరిరక్షకులు మాత్రం అందరూ సమానమేనని, హిందువులందరూ బంధువులేనని నినాదాలు మాత్రం ఇంకా చెబుతూనే ఉన్నారు. ఇటీవల ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అంటరానితనం మీద చాలా చోట్ల తన వ్యతిరేకతను తెలియజేశారు. తాగే నీటికి, దేవాలయ ప్రవేశానికి, శ్మశానంలో ఖననం, దహనం కోసం ఎటువంటి అంటరానితనం పాటించకూడదని స్పష్టం చేశారు. కానీ ఆచరణలో ఆయన మాటలను ఎవ్వరూ ఖాతరు చేయడం లేదు. ఆయన సంఘంలోని కింది స్థాయి నాయకులు కూడా ఆయన మాటలను పట్టించుకొన్నట్టు లేదు. ఇది ఒక దురదృష్టకరమైన అనుభవం. అయితే వివేకానంద, బాబా సాహెబ్ అంబేద్కర్ కొన్ని సార్లు గాంధీ లాంటి వాళ్లు అంటరానితనాన్ని తీవ్రంగా నిరసించారు. ముఖ్యంగా దేవాలయ పూజారులు కేవలం ఒకే కులానికి చెందిన వారు ఉండడం హిందూ మతానికి తీవ్రమైన నష్టం కాగలదని కూడా ప్రత్యేకించి బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టం చేశారు. హిందూ మతానికి ఒక ప్రామాణిక గ్రంథం లేకపోవడం, ఎవరికి తోచిన విధంగా వాళ్ల మతాన్ని నిర్వచించడం, కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఒక ఐక్యత బంధం లేకుండా పోయిందని, అందువల్ల హిందూ మతాన్ని అంగీకరించి, దానిని అనుసరించి, అమలు చేసే వ్యక్తులను ఎంపిక చేసి, అందుకనుగుణంగా మత సాంప్రదాయాలను, సంస్కృతినివారికి బోధించి, దాని ప్రాతిపదిక మీద పూజారులను ఎంపిక చేయడం వల్ల అందరికీ హిందూ మతం మీద హక్కు ఏర్పడుతుందని బాబా సాహెబ్ అంబేద్కర్ తన కుల నిర్మూలన గ్రంథంలో పేర్కొన్నారు. అసలు కులం ఏర్పడడానికి, అది బలంగావేళ్లూనుకోవడానికి ఒకే కులాన్ని పూజారి హక్కులను కల్పించడమని, అందువల్ల ఆ కులం తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి, ఇతర ప్రజలను వివిధ రూపాల్లో వేర్వేరుగా నిర్వచించి ఒక సమూహంగా ఉండకుండా చేస్తుందని, అంబేద్కర్ చాలా స్పష్టంగా తన గ్రంథంలో పేర్కొన్నారు. చెడును కాదు, మంచిని కూడా మనం మననం చేసుకుందాం. హిందూ ధర్మ పెద్దలు ఆ మంచిని కనీసం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారని ఆశిద్దాం. దక్షిణాసియా దేశాల్లో భారత దేశం తర్వాత ప్రముఖమైన దేశాల్లో ఇండోనేషియా ఒకటి. ఈ దేశంలో 90 శాతం జనాభా ముస్లిం మతాన్ని అనుసరిస్తున్నారు. 15వ శతాబ్దం వరకు ఆ దేశం కూడా హిందూ, బౌద్ధ సాంప్రదాయాలనే అనుసరించింది. ఆ తర్వాత ముస్లిం ఆక్రమణల తర్వాత ముస్లిం దేశంగా మారిపోయింది. అటువంటి మెజారిటీ ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియాలో ఒకే ఒక రాష్ట్రం బాలిమాబాం హిందూ రాష్ట్రంగా మిగిలిపోయింది. మన దేశం నుంచి చాలా మంది ప్రతి సంవత్సరం బాలికి వెళ్లి వస్తుంటారు. అందమైన ప్రదేశాలు, మంచి వాతావరణం, ప్రజల ఆదరణ మనల్ని కట్టిపడేస్తుంటాయి. అయితే అంతకన్న ముఖ్యమైనది మరొకటుంది. మన దేశం నేర్చుకోవాల్సింది అక్కడే ఉంది. అదే బాలి హిందూ సాంప్రదాయం. బాలిలోని ప్రజలందరూ హిందూ దేవుళ్లనే పూజిస్తారు. ముఖ్యంగా బ్రహ్మ, విష్ణు, శివున్ని ఆరాధిస్తారు. కాని అక్కడ మన దేశంలో ఉన్నట్టు కులాధిపత్యం లేదు. ఇన్ని వందల కులాలు లేవు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే తేడాలున్నాయి. అయితే మన దేశంలో ఉన్నంత దొంతర అంతరాలు కానరావు. ఈ విషయంపైన చాలా మంది సామాజిక వేత్తలు ఎన్నో పరిశోధనలు చేశారు. దేవాలయాల ప్రవేశం మీద ఆంక్షలు, ఒక కులం మీద మరొక కులం కుట్రలు, వివక్షలు లేవు. అన్నింటి కన్న ముఖ్యమైన అంశం ఈ దేశంలో అంటరానితనం లేదు. ఒకరిని ముట్టుకుంటే మైలపడిపోతామనే కుల రోగం అక్కడ లేదు. అంతకన్న ముఖ్యమైన అంశం పూజారి వ్యవస్థ. ఇక్కడ కేవలం బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఉండరు. హిందూ ధర్మ సాంప్రదాయాలు తెలిసిన ఎవరినైన ప్రజలు తమ పూజారిగా నిర్ణయిస్తారు. ఒక్క కులం గుత్తాధిపత్యం మతం మీద లేదు. అంతేకాకుండా ఏ పూజారి అయినా సాంప్రదాయాలను ఉల్లంఘిస్తే శిక్షార్హులు అవుతారు. ప్రజలందరికీ ఆ పూజారి మార్గదర్శకుడుగా, ఆదర్శనీయుడుగా ఉండాలి. ఇది బాలి ఒక రాష్ట్రాన్ని ఎటువంటి విభేదాలు లేకుండా ఒక సమూహంగా ఉండ గలుగుతుంది. అందువల్లనే మొత్తం దేశం ముస్లిం దేశమైనప్పటికీ బాలి కేవలం పది శాతం జనాభా తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంటున్నది. ఇది ఇలా ఉండడానికి, బాలి దీవి ప్రజలు గతంలో అనుసరించిన బౌద్ధం నుంచి స్థానిక ప్రాచీన మత సాంప్రదాయాల నుంచి ఎన్నో విషయాలను తర్వాతి తరాలు ఇముడ్చుకున్నారు. ఆ విధంగా హిందూ మతాన్ని అక్కడ సంస్కరించుకున్నారు. అదే విధంగా 1960 ప్రాంతంలో అక్కడ కమ్యూనిస్టు పార్టీ జరిపిన రాజకీయ పోరాటం కూడా హిందూ మతాన్ని మరింత మెరుగుపరుచుకున్నది. విషయాలన్నీ అక్కడి ప్రజల ఆచార, సాంప్రదాయాల్లో ఉన్నాయి. ఎంతో మంది సామాజిక నిపుణులు జరిపిన పరిశోధనల్లో ఉన్నాయి. బాలిలో ఉన్నది హిందూ మతం. భారతదేశంలో ఉన్నది హిందూ మతమే. రెండింటి మధ్య ఎంతకింత తేడా దీనికి కారణం ఒక్కటే, బాలి హిందూ ధర్మరక్షకులు తమను తాము సంస్కరించుకున్నారు. మనం మాత్రం ఇంకా అయిదు వేల కింది అంతరాలను ప్రవచించి ధర్మశాస్త్రాలను వల్లె వేసి మన చాందసవాదాన్ని మరింత పెంచుకుంటున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. హిందూవులందరూ బంధువులే అని భావిస్తున్న వాళ్లందరూ ఎవరికి వారు అవలోకనం చేసుకొని ఆధునిక సమాజాన్ని నిర్మించుకోవడానికి ముందుకు వస్తే మంచిది.

# 'కారు' కోసం ఆ ముగ్గురి పోరు





తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బహుశా 2016లో భారత రాష్ట్ర సమితి నాయకురాలు కల్వకుంట్ల కవిత ఒక తెలుగు న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్ రాజకీయ వారసుడు ఎవరని అడిగితే ఇంకెవరు రామన్నే అని చెప్పారు. దాదాపు పదేళ్లు గడిచిపోయిన తర్వాత ఇప్పుడు ఆ పరిస్థితి తారుమారు అయినట్టు కనిపిస్తున్నది. తన కుమారుడి డిగ్రీ పట్టా ప్రదానోత్సవంలో పాల్గొనేందుకు కవిత అమెరికా విమానం ఎక్కుతున్న సమయంలో తెలంగాణ రాజధానిలో పెద్దయెత్తున చర్చ జరుగుతున్నది.. కవిత కొత్త పార్టీ పెడతారా, తండ్రిని ధిక్కరించి టిఆర్ఎస్ నుంచి బయటకు వస్తారా అని. పదేళ్ల కాలంలో ఎందుకు ఇంత మార్పు వచ్చింది? గత మాసంలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవం సందర్భంగా ఆ పార్టీ కార్యాధ్యక్షుడు కేటీఆర్ పలు టీవీ చానళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో 'తెలంగాణ రాష్ట్రం సాధిస్తే చాలు ఇంకేమీ అవసరం లేదు అనుకున్నాను, మంత్రి పదవి కూడా ఆశించలేదు, నేను అమితంగా వ్యతిరేకించే కాంగ్రెస్ లో గనుక ఆనాడు మా నాయన టిఆర్ఎస్ ను విలీనం చేసి ఉంటే రాజకీయాల్లో కూడా ఉండేవాడిని కాను. ఆ మాట సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పడంకోసం ఆమె నివాసంలోకి వెళు తుండగానే హరీశ్ రావుకు, నా భార్యకు స్పష్టంగా చెప్పాను' అన్న కేటీ రామారావు ఇప్పుడు ఎందుకు కేసీఆర్ ఏకైక వారసుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతున్నది. అధికారంలో ఉన్నప్పుడే భారత రాష్ట్ర సమితిలో కెసిఆర్ వారసత్వంకోసం మూడు స్తంభాలాట మొదలయింది. కేటీ రామారావు, హరీశ్ రావు, కవిత మధ్య పొరపొచ్చాలకు సంబంధించిన వార్తలు మీడియాకు మృష్టాన్న భోజనం అయిన విషయం తెలిసిందే. అయితే దాదాపు అన్ని సందర్భాల్లో ముగ్గురూ 'కేసీఆరే మా నాయకుడు, మేమంతా ఆయన విధేయులం' అని చెబుతూ వచ్చినా తాజా పరిస్థితి మాత్రం ఆ ముగ్గురి అంతరంగాలను ఆవిష్కరిస్తున్నట్టే కనిపిస్తున్నది. నిన్న మొన్నటిదాకా 'కేసీఆర్ నాయకుడు.. ఆయన నేతృత్వంలోనే నేను ఒక సైనికుడిగా పని చేస్తాను' అని చెబుతూ వచ్చిన మాజీ మంత్రి, పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న సీనియర్ నాయకుడు హరీశ్ రావు హఠాత్తుగా కేటీ రామారావుకు నాయకత్వం అప్పగించినాసరే, కెసిఆర్ ఆదేశాలమేరకు ఆయన కింద కూడా పనిచేయడానికి తాను సిద్ధమని చెప్పడం పెద్ద చర్చకు దారి తీసింది. పార్టీకి విధేయుడు, మరీ ముఖ్యంగా నాయకుడిపట్ల అపారమైన భక్తిప్రపత్తులు కలిగిన హరీశ్ రావు ఎందుకు స్వరం మార్చినట్టు? దీని వెనుక మతలబు ఏమిటి? అని చర్చ జోరందుకున్న సమయంలో కేటీ రామారావు స్వయంగా హరీశ్ రావు ఇంటికి వెళ్లి దాదాపు మూడు గంటలపాటు సమాలోచనలు జరపడం మరింత చర్చనీయాంశం అయింది. వారి మధ్య జరిగిన సంభాషణ ఏమిటన్నది ఊహకు అందని విషయం ఏమీ కాదు. కేసీఆర్ వారసుడిగా ఆయన కుమారుడే ఉంటాడు అనడానికి, అధినాయకుడు కూడా అదే కోరుకుంటాడు అనడానికి నిదర్శనంగా ఇప్పటికే కొన్ని సంఘటనలు జరిగాయి. 2018 ఎన్నికల తర్వాత కేసీఆర్ త్వరలో కేటీఆర్ ని ముఖ్యమంత్రిగా ప్రకటించబోతున్నారనే వార్తను పార్టీలోని రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ప్రజల స్పందనకోసం ప్రచారంలోకి తెచ్చారు. దానికి సరైన స్పందన రాకపోగా కొంత వ్యతిరేకత ఉందని గ్రహించిన కేసీఆర్ మళ్ళీ తానే దాన్ని సరిదిద్దుకుంటూ 'నేను ఉన్నంతకాలం నేనే ముఖ్యమంత్రిని, నేనే నాయకుడిని' అని చెప్పుకున్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక గత మాసంలో రజతోత్సవ వేడుకల సందర్భంగా కూడా కేటీ రామారావే పార్టీ తదుపరి నేత అనే సంకేతాలు వెళ్లేట్టుగా సంఘటనలు జరిగాయి. తొలుత హరీశ్ రావుకి ఉత్సవాల నేతృత్వ బాధ్యతలు అప్పగించిన కేసీఆర్ మధ్యలో మనసు మార్చుకుని ఆ బాధ్యతను పూర్తిగా కేటీ రామారావు అప్పగించినట్టుగా బయటకు కనిపించే విధంగా పరిణామాలు మారుతూ వచ్చాయి. రజతోత్సవ వేడుకల వేదిక మీద కూడా కెసిఆర్ తన కుమార్తె కవితకుగానీ, హరీశ్ రావుకుగానీ ప్రాధాన్యత లేకుండా చేయడం చర్చనీయాంశం అయింది. అయినా కెసిఆర్ ఇంకా క్రియాశీలక రాజకీయాల్లో ఉండగానే ఎందుకని వారసత్వ చర్చ వస్తున్నది? ఇటీవల ఆయన కొడుకు, కూతురు ఇద్దరూ రాజకీయ సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు వారి మద్దతుదారులు 'సీఎం సీఎం' అంటూ నినదించినా అగ్రనాయకుడు ఉండగా అలా కోరుకోవడం సరైనది కాదని నివారించినట్టుగా కనిపించదు. మొన్నటికి మొన్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజపురం శివారులో నాంచారమ్మ కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు జరిపిన కవిత అక్కడ నాంచారమ్మ అమ్మవారి వేషధారణలో వచ్చిన బాలికలతో సోది చెప్పించుకున్నారు. 'భవిష్యత్తులో మీరే తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతార'ని చిన్నారులు అనడంతో ఆ మాటలను కవిత చిరునవ్వుతో ఆలకించారు కానీ వారించే ప్రయత్నం ఏమి చేయలేదు. ఇటీవలి కాలంలో కవిత హాజరవుతున్న పలు సభల్లో ఆమెను ఉద్దేశించి గుంపులో నుండి 'సీఎం సీఎం' అనే నినాదాలు వినిపించినా ఆమె ఆక్షేపించలేదు. ఇదే పరిస్థితి కేటీ రామారావు సభల్లో కూడా కనిపిస్తుంది. పోరాడి రాష్ట్రం సాధించిన నాయకుడు ఇంకా ఆరోగ్యంగా ఉండగా, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండగా ఈ నినాదాలు ఏమిటని గట్టిగా మందలించింది లేదు. ఇక్కడ ఒక పోలిక తీసుకురావచ్చు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఎన్నో ఏళ్లకు తాను ఆయన వారసురాలిని అంటూ, ముఖ్యమంత్రిని అవుతానంటూ ఆయన కూతురు షర్మిల బయలుదేరారు. తన సోదరుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆనాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు రాజకీయంగా, ఆర్థికంగా కూడా ఇవ్వవలసినంత భాగస్వామ్యం ఇవ్వనందుకు ఆమె అలిగి బయటకు వచ్చి రాజకీయాలు చేసే ప్రయత్నం చేశారు. సొంత పార్టీ పెట్టి ఘోరంగా విఫలమై, కాంగ్రెస్ పార్టీ లో చేరి ఆంధ్రప్రదేశ్ లో ఆ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అక్కడ ఇవన్నీ వైయస్సార్ మరణానంతరం జరిగా యి. ఇక్కడ కేసీఆర్ క్రియాశీలకంగా ఉన్న కాలంలోనే కవిత తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారంటే సహజంగానే చర్చ జరుగుతుంది. రామన్నే కేసీఆర్ వారసుడు అన్న దగ్గరనుండి రాజకీయ వారసత్వంలో వాటా కోరుకునే వరకు లేదా వారసురాలిని కావాలని కోరుకునేవరకు కవితలో వచ్చిన మార్పు ల వెనక కారణాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయం లో కేసీఆర్ సంతానమిద్దరూ హరీశ్ రావు తర్వాతనే రాజకీయరంగ ప్రవేశం చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ జాగృతి పేరిట పార్టీ కార్యక్రమాలకు ఆమె కొంత ఊపునిచ్చిన మాట వాస్తవం. అందుకు ప్రతిఫలంగా నిజామాబాద్ నుంచి లోకసభ సభ్యురాలుగాఎన్నికై రెండవ పర్యాయం స్వయంకృతాపరాధంవల్ల ఓడిపోయారు. అయినా నాయకుడు ఆమెను శాసనమండలికి పంపించిన విషయం తెలిసిందే. అయితే ఇటీవలి కాలంలో ముఖ్యంగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా తీహార్ జైలుకు వెళ్లి వచ్చిన తరువాత కొన్ని మాసాలకు తిరిగి ప్రజల్లోకి వచ్చి వివిధ విషయాల మీద మాట్లాడుతున్న కవిత పార్టీలో తనకు అన్యాయం జరుగుతున్నదనే భావనలో ఉన్నారు. అది పలుమార్లు ఆమె నోటనే బయటపడింది కూడా. నిజానికి ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను ఆరు మాసాలు జైలుకు వెళ్లి వచ్చినా పార్టీ అగ్రనాయకత్వంనుండి సరైన స్పందన లేదని అభిప్రాయంతో ఉన్నారు. ఆ మేరకు ఆమె పార్టీ పరిణామాలపట్ల, తనపట్ల పార్టీ వ్యవహరిస్తున్న తీరు విషయంలో కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ తండ్రికి లేఖ రాసినట్టుగా చర్చ జరుగుతున్నది. లేఖలో ఏమున్నది అనే విషయం మనకు తెలియకపోయినా కొన్ని సందర్భాలలో ఆమె తన అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రకటించడం పార్టీ నాయకత్వానికి.. ముఖ్యంగా పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కు, ఆయన వారసుడిగా ప్రచారంలో ఉన్న కేటీ రామారావుకు కొరుకుడు పడని విషయాలన్నది స్పష్టం. 'భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాం కానీ సామాజిక తెలంగాణ కోసం ఇంకా పోరాడాల్సి ఉంది' అని కవిత బహిరంగంగా మాట్లాడడం అంటే తన తండ్రి పాలనలో వివిధ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగలేదని భావిస్తున్నట్టే కదా. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని పార్టీ బహిష్కరించినా, కేసీఆర్ సహా నాయకులెవరూ అందులో పాల్గొనకపోయినా కవిత అందులో పాల్గొనడం నాయకత్వానికి కంటగింపుగానే కనిపించింది. అమెరికా వెళ్లే ముందు కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కూడా తనపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్ళు ఎవరో తనకు తెలుసు అని చెప్పడం గమనార్హం. ఇది తన సోదరుడిని లేదా హరీశ్ రావును ఉద్దేశించి మాట్లాడిన విషయాలని అర్థం అవుతూనే ఉంది. వయసురీత్యా, ఆరోగ్యరీత్యా లేదా జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా కెసిఆర్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లయితే రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారో అనే విషయంలో తగాదా జరగడం సహజం. ఇంతకుముందే చెప్పుకున్నట్టుగా వారసత్వ తగాదాలు ఒక నాయకుడి నిష్క్రమణ అనంతరం జరుగుతాయి. చాలా కొద్ది సందర్భాలలోనే బహుళ ప్రజాదరణ కలిగిన నాయకుడు బ్రతికి ఉండగానే తిరుగుబాటు చేసి పదవీచ్యుతుడిని చేయడం చూసాం. అటువంటి సందర్భాలు భారతదేశ రాజకీయాల్లో తక్కువ. ఎన్టీ రామారావుకు జరిగిన వెన్నుపోటు అందుకు ఉదాహరణ. ఎంజీ రామచంద్రన్ చనిపోయాకే జయలలిత ఆయన రాజకీయ వారసత్వంకోసం పోటీపడి గెలిచారు. జవహర్లాల్ నెహ్రూ మరణానంతరం మరో ప్రధానమంత్రి కొద్దిరోజులు బాధ్యతలు నిర్వహించిన తర్వాతే శ్రీమతి ఇందిరాగాంధీకి తండ్రి రాజకీయ వారసత్వం దక్కింది. మన ఉమ్మడి రాష్ట్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి వచ్చినా రాజశేఖర్ రెడ్డి కుమారుడు అనే అపారమైన ప్రజాభిమానాన్ని చూరగొంటూ ఉన్నారు. రాష్ట్రాన్ని సాధించుకుని ప్రజల మెప్పు పొంది అధికారంలోకి వచ్చి, పది సంవత్సరాల తర్వాత ప్రజలు తిరస్కరిస్తే ప్రతిపక్షంలో కూర్చున్న పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే ఇప్పుడు చేయాల్సింది వారసత్వం కోసం తగాదాపడటం కాదు. నెపం ప్రజల మీద నెట్టకుండా ఓటమికి కారణాలు విశ్లేషించుకుని జరిగిన తప్పులను సరిచేసుకొని ఆ తప్పులు మళ్ళీ జరగవని చెప్పి ప్రజలను మెప్పించి ఓట్లు అడిగితే ఫలితం ఉండొచ్చు. రాజకీయ వ్యూహరచనలో, ఎత్తుగడలలో తలపండిన కేసిఆర్ ఈ ముగ్గురినీ సముదాయించో, కఠినంగా వ్యవహరించో దారికి తెచ్చుకొని ఐక్యంగా అధికార కాంగ్రెస్ మీద పోరాటం చేస్తారా లేక కాగల కార్యం గంధర్వులే తీరుస్తారులే అని చోద్యం చూస్తారా?

# సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?: జగన్




అమరావతి: టిడిపికి బలం లేకున్నా ఉప ఎన్నికల్లో గెలిచినట్టు ప్రకటించుకుంటున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. నరసరావుపేట, కారంపూడిలో గెలిచామని ప్రకటించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..కుప్పం మొదలు ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితని, రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదని మండిపడ్డారు. సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?నని జగన్ ప్రశ్నించారు. పోలీసులను పెట్టి వైఎస్ఆర్ సిపి సభ్యులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యలమంచిలిలో తమ పార్టీ గట్టిగా నిలబడి గెలిచామని చెప్పారు. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత రావాలంటే సమయం పడుతుందని, కూటమి ప్రభుత్వంపై నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలియజేశారు. తనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు హామి ఇచ్చారని, జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నారని పేర్కొన్నారు. కానీ వాటన్నింటినీ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. "మన ప్రభుత్వంలో మేనిఫెస్టోతో గడప గడపకూ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి వెళ్లాము. మనం చేసిన మంచి ఎక్కడికీ పోదు." అని అన్నారు. 10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రభుత్వాన్ని ఫుట్బాల్ లా తంతారని ధ్వజమెత్తారు. హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉందని, మాట ఇవ్వడమంటే వెన్ను పోటని బాబు నిరూపించారని విమర్శించారు. పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని చెప్పారు. రూ.3600 కోట్లు పెండింగ్ లో పెట్టారని, ఆరోగ్య ఆసరాలను పూర్తిగా ఎత్తివేశారని అన్నారు. వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని జగన్ స్పష్టం చేశారు.

# హిందూ-ముస్లిం రాజకీయాలే.. అన్ని సమస్యలకు మూల కారణం: కెజ్రీవాల్



న్యూఢిల్లీ: గత 75 సంవత్సరాలుగా ప్రధాన పొలిటికల్ పార్టీలు ఆచరిస్తున్న హిందూ-ముస్లిం రాజకీయాలే దేశంలోని అన్ని సమస్యలకు మూల కారణమని ఢిల్లీ మాజీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మంగళవారం పార్టీ విద్యార్థి విభాగం- అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఫర్ ఆల్టర్నేటివ్ పాలిటిక్స్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. "మన దేశం చాలా సమస్యలతో సతమతమవుతోంది. ప్రజలకు ఆహారం, విద్య అందుబాటులో లేదు. ఇలా ఎందుకు జరుగుతోంది?.. ఎందుకంటే బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు గత 75 సంవత్సరాలుగా రాజకీయాల్లో మాత్రమే మునిగిపోయాయి" అని విమర్శించారు. "ఈ పార్టీలు మన పాఠశాల పిల్లలకు హిందూ-ముస్లిం గురించి మాత్రమే బోధిస్తున్నాయి. మన దేశంలో సమస్యలకు ఇదే మూల కారణం" అని ఆయన అన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం.. దేశ రాజధానిలో విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. నగరంలో సుదీర్ఘ విద్యుత్ కోతలపై ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. "ఇప్పుడు ఢిల్లీలో మూడు నుండి నాలుగు గంటల పాటు విద్యుత్ కోతలు ఉన్నాయి. ఇలా గతంలో జరగలేదు. మూడు నెలల్లోనే, వాళ్లు(బిజెపి) ఢిల్లీలో విద్యను నాశనం చేయడం ప్రారంభించారు" అని ఆయన మండిపడ్డారు. ఆప్ పదేళ్ల పాలనలో ప్రైవేట్ పాఠశాల మాఫియా ఫీజులు పెంచడానికి అనుమతించలేదని ఆయన చెప్పారు. ఎన్నికలను పూర్తి నిజాయితీతో ఎదుర్కోవచ్చని ఆప్ నిరూపించిందని కేజ్రీవాల్ అన్నారు. ASAP గురించి మాట్లాడుతూ.. ఫోరం కింద దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో విద్యార్థి సాంస్కృతిక బృందాలు ఏర్పడతాయని ఆయన చెప్పారు.

# తిరువూరు మున్సిపల్ ఎన్నిక హైకోర్టు కీలక ఆదేశాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ టిఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ కౌన్సిలర్లకు అరగంటలో భద్రతా ఏర్పాట్లు చేయాలని హైకోర్టు ఆదేశించింది. డిసిపి స్థాయి అధికారితో కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని వివరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోర్టుకు విన్నవించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పోలీసులు పాటించడం లేదని కోర్టుకు న్యాయవాదులు తెలిపారు. తక్షణమే ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టాలని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం నుండి తిరువూరులో టిడిపి శ్రేణులు అరాచకం సృష్టిస్తున్నాయి. వైసిపి కౌన్సిలర్లను ఎన్నికలకు రాకుండా అడ్డుకోవడానికి టిడిపి కుట్రలు చేస్తోందని వైసిపి ఆరోపణలు చేస్తుంది. వైసిపి కౌన్సిలర్లపై దాడి చేయడానికి టిడిపి కుట్రలు పన్నుతోందన్నారు. తిరువూరు నగర పంచాయతీ కి సంబంధించి మొత్తం 20 మంది కౌన్సిలర్లులకు ఓటు హక్కు ఉండగా ఎక్స్ అఫీషియల్ హోదాలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి మొత్తం 21 ఓట్లు ఉన్నాయి. టిడిపికి ముగ్గురు కౌన్సిలర్లు ఉండగా, వైసిపికి చెందిన కౌన్సిలర్లలో కాకర్లమూడి సుందర్ కుమార్, పసుపులేటి శరత్ బాబు తెదేపాలో చేరారు. మరో ఇద్దరు వైసిపి కౌన్సిలర్లు దారా పద్మా నీలిమ, గతం కస్తూరిబాయి కూడా తెలుగుదేశం పార్టీకి బయట నుండి మద్దతు ఇస్తున్నట్టు సమాచారం. దీంతో టిడిపి 9, వైసిపికి 12 ఓట్లు ఉన్నాయి. వైసిపికి చెందిన కౌన్సిలర్ రమాదేవి విదేశాల్లో ఉండడంతో వైసిపి బలం 11కి పడిపోయినట్టు సమాచారం.

# గుడ్ న్యూస్.. మెట్రో చార్జీలు తగ్గింపు



హైదరాబాద్: నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్త దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. కాగా, ఇటీవల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

# గజ రాజులకూ పేర్లుంటాయ్

## ఏనుగులూ పేర్లతో పిలుచుకుంటాయని గుర్తించిన శాస్త్రవేత్తలు
## ప్రత్యేక శబ్దంతో తమ గుంపులోని ఏనుగులకు సిగ్నల్స్
## మనుషుల మాదిరిగానే ఏనుగులకు ప్రత్యేక భాష ఉన్నట్టు గుర్తింపు
## అమెరికాలోని కొలరాడో యూనివర్సిటీ శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడి

అమరావతి: మనం ఒకరినొకరు పేర్లతో పిలుచుకోవడం సహజం. ఇలా పేర్లు పెట్టుకుని సంబోధించుకోవడానికి మాట్లాడటం రావాలి. అందుకు ఓ భాష కూడా కావాలి. అది మనుషులకు మాత్రమే సాధ్యమనే భావన నిన్నమొన్నటి వరకు భావించేవారు. కానీ.. కొన్ని రకాల వన్యప్రాణులు కూడా మాట్లాడుకుంటాయని.. వాటికి కూడా భాష ఉంటుందని వివిధ పరిశోధనల్లో తేలింది. ఇప్పుడు అలా మాట్లాడుకునే వన్య ప్రాణుల్లో ఏనుగులు కూడా ఉన్నాయని తాజాగా గుర్తించారు. అడవుల్లో జీవించే ఏనుగులు పేర్లతో పిలుచుకుంటాయని తేలింది. అమెరికాలోని కొలరాడో యూనివర్సిటీకి చెందిన రీసెర్చర్ మైకేల్ బార్టో నేతృత్వంలోని బృందం కెన్యాలోని ఆఫ్రికన్ ఏనుగులపై జరిపిన అధ్యయనంలో ఈ విషయం తేలింది. నేచర్ ఎకాలజీ అండ్ ఎవల్యూషన్ జర్నల్‌లో ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఏనుగులు చేసే రకరకాల శబ్దాలను శాస్త్రవేత్తలు రికార్డు చేసి వాటి ప్రవర్తనను గమనించారు. అవి తమ గుంపులోని ఇతర ఏనుగులను గుర్తించడానికి ప్రత్యేకమైన, తక్కువ ఫ్రీక్వెన్సీ గల శబ్దాలను (ఇన్‌ఫ్రా సౌండ్) ఉపయోగిస్తాయని కనుగొన్నారు. ఈ శబ్దాలు మనం పేర్లుగా భావించే వాటితో సమానమని తేలింది. ఒక ఏనుగు తన సమూహంలోని మరో ఏనుగును పిలవాలనుకుంటే ఒక నిర్దిష్టమైన శబ్దాన్ని చేస్తుంది. అది ఆ ఏనుగు మాట్లాడాలనుకున్న మరో ఏనుగుకు మాత్రమే సంబంధించిన శబ్దం అని స్పష్టమైంది. ఒక్కో ఏనుగుకు ఒక్కో ప్రత్యేకమైన శబ్దం ఉంది. ఈ శబ్దాలు కామన్‌గా ఇతర అన్ని జంతువులు ఒకే రకంగా చేసేలా లేకపోవడం ఈ పరిశోధనలో గుర్తించిన కీలకమైన అంశం.

ఏఐ టెక్నాలజీతో శబ్దాల విశ్లేషణ

శాస్త్రవేత్తలు ఏఐ టెక్నాలజీని ఉపయోగించి ఏనుగుల శబ్దాలను విశ్లేషించారు. పరిశోధకులు ఒక గుంపులోని ఏనుగులను గుర్తించేందుకు పేర్లు పెట్టారు. అందులో ఒక ఏనుగుకు 'మాంబా' అని పేరు పెట్టి దాన్ని నిరంతరం గమనించారు. 'మాంబా' ఒక నది దగ్గర నీళ్లు తాగుతుండగా, గుంపులోని మరో ఏనుగు దాన్ని పిలవడానికి ఒక ప్రత్యేకమైన గుండ్రని శబ్దాన్ని చేసింది. ఆశ్చర్యకరంగా 'మాంబా' మాత్రమే ఆ శబ్దానికి స్పందించి తల ఎత్తి ఆ దిశగా చూసింది. మిగతా ఏనుగులు ఆ శబ్దాన్ని పట్టించుకోలేదు. దీనిద్వారా ఏనుగులు వ్యక్తిగత పేర్లను ఉపయో గిస్తాయని నిర్ధారణ అయింది.



అసాధారణ మేధస్సు గజరాజుల సొంతం

సాధారణంగా అడవి జంతువులు ఒకే రకమైన అరుపులు, శబ్దాల ద్వారా సంభాషించుకుంటాయి. ఈ శబ్దాలన్నీ కామన్‌గా ఉంటాయి. ప్రత్యేకంగా ఒక్కో దానికి ఒక్కో రకమైన శబ్దాలు ఉండవు. కానీ.. ఏనుగులు ప్రత్యేకంగా మనుషుల మాదిరిగానే సంభాషించుకునేలా శబ్దాలు చేసుకోవడం కొత్త విషయం. అవి ఒక శబ్దాన్ని చేయడంతోపాటు అది ఎవరు చేశారో, ఎవరి కోసం చేశాయో కూడా గుర్తించగలుగుతున్నాయి. అంటే వాటికి బుద్ధితో ఆలోచించే సామర్థ్యం ఉన్నట్టు స్పష్టమైంది. ఏనుగులు బలమైనవే కాదు.. అసాధారణమైన మేధస్సు కలిగిన సామాజిక జీవులని తాజా అధ్యయనంలో వెల్లడైంది.

డాల్ఫిన్లు, చిలుకలకు ప్రత్యేక భాష

ఇప్పటివరకు డాల్ఫిన్లు, చిలుకలు ఒకదాన్ని ఒకటి గుర్తించడానికి శబ్దాలను చేస్తాయని భావించేవారు. ఒక డాల్ఫిన్ తన సమూహంలోని మరో డాల్ఫిన్ చేసే స్వరాన్ని అనుకరించి దాన్ని పిలుస్తుంది. కానీ.. ఏనుగులు ప్రత్యేకమైన శబ్దాలను ఉపయోగిస్తుండటం.. అవి మనుషుల సంభాషణ పద్ధతికి చాలా దగ్గరగా ఉండటంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఏనుగులు తమ సమూహంలో ఉన్న ఇతర ఏనుగులతో బలమైన బంధాలను ఏర్పర్చుకుంటాయి. కలిసి ప్రయాణించడం, కలిసి ఆహారం సేకరించడం, శత్రువుల నుండి ఒకదానిని మరొకటి రక్షించుకోవడం ద్వారా తమ బంధాన్ని మరింత దృఢంగా మార్చుకుంటాయి. అయితే వాటికి ఒక శబ్దాల భాష ఉన్నట్టు తాజాగా బయటపడటంతో అవి మనుషులతో చాలా దగ్గరగా ఉన్నట్టు తేలింది. 'ఏనుగులు మనం ఊహించిన దానికంటే ఎక్కువ సంక్లిష్టతను కలిగి ఉన్నాయి. వాటి సామాజిక నిర్మాణం, సంభాషణ పద్ధతులు మనుషులతో సమానంగా ఉన్నాయి' అని ఈ అధ్యయనంలో పాల్గొన్న ఒక శాస్త్రవేత్త తెలిపారు.

# బాలికల విద్యకు ప్రేమ్‌జీ చేయూత

మనదేశంలో ఆడపిల్లలు చదువుకోవాలంటే ప్రధాన సమస్య డబ్బు. ప్రాథమిక విద్య పూర్తి కాగానే.. ఆర్థిక స్థోమత లేక, పెళ్లీడు రాగానే పెళ్లిచేసి పంపించేస్తే సరిపోతుందని.. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచిస్తుంటారు. ఈ నేపథ్యంలో బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. అయినా ఇప్పటికీ లక్షల మంది బాలికలు బడికి పోవడం లేదు. అలాంటి అమ్మాయిల ఉన్నత విద్యకు చేయూత ఇచ్చేందుకు అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ముందుకొచ్చింది. వచ్చే మూడేళ్లలో ఏటా రూ.750 కోట్ల చొప్పున బాలికల కాలేజీ చదువుల కోసం భారీ ఎత్తున రూ.2,250 కోట్లు వెచ్చించనుంది.

### అజిమ్ ప్రేమ్ జీ..

దేశంలోని అపర కుబేరుల్లో ఒకరు. ఆయన స్థాపించిన విప్రో కంపెనీ అంటే విలువలకు పెట్టిందిపేరు. అజిమ్ ప్రేమ్‌జీ అనగానే దాతృత్వం గుర్తుకొస్తుంది. 2019లో విప్రో కంపెనీలో తన వాటా 7.6 బిలియన్ డాలర్లను తన అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు ఇస్తున్నట్టు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. 2023 జనవరి వరకు సేవా కార్యక్రమాల ద్వారా రూ.2,40,000 కోట్లు ఖర్చు చేసినట్లు అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ వెల్లడించింది. కరోనా సమయంలో ఆక్సిజన్ బెడ్లు, ఐసీయూ బెడ్లు, ఇతర సాయం కోసం సుమారు రూ.2,000 కోట్లు ఖర్చు చేశారు. కర్ణాటకలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు 2024 నుంచి.. వారంలో నాలుగు రోజులు ఉచితంగా కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారు. దీనిద్వారా 55 లక్షల విద్యార్థులకు గుడ్లు అందించేందుకు ఏడాదికి రూ.800 కోట్ల వ్యయం చేస్తున్నారు. చెప్పుకొంటూ పోతే ఈ జాబితా పెద్దదే. ఇంత దొడ్డ మనసున్న ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఇప్పుడు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

### 2.5 లక్షల మందికి..

అజిమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్ పథకం ద్వారా ఎంపికైన మొత్తం 2,50,000 మంది అమ్మాయిలకు సంవత్సరానికి రూ.30వేల చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తారు. అంటే సంవత్సరానికి రూ.750 కోట్లు.. మూడేళ్లకు రూ.2250 కోట్లు మేర బాలికల ఉన్నత విద్య



కోసం అజిమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ వెచ్చించనుంది. తద్వారా దేశంలోలాభాపేక్షలేని సంస్థ ద్వారా అమలవుతున్న భారీ ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ - డీబీటీ) గా ఇది నిలవనుంది.

### అజిమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి, 12వ తరగతి పూర్తి చేసుకున్న అమ్మాయిలు అజిమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. గుర్తింపు పొందిన ప్రభుత్వ లేదా ప్రైవేట్ కాలేజీ లేదా యూనివర్సిటీలో రెగ్యులర్ డిగ్రీ లేదా డిప్లొమా కోర్సుల్లో చేరిన అమ్మాయిలు కూడా దరఖాస్తుకు అర్హులే. ఇలా ఆయా కోర్సులో చేరి స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులకు కోర్సు పూర్తయ్యే వరకూ ఏటా రూ.30వేల ఉపకారవేతనం అందుతుంది. ఇలా మూడేళ్ల డిగ్రీ లేదా డిప్లొమా కోర్సు పూర్తి చేసుకునే వరకూ ప్రతి విద్యార్థినికి మొత్తం రూ.90వేల ఉపకార వేతనం లభిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్‌లో ఈ స్కాలర్‌షిప్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇందుకు అవసరమైన పత్రాలు.. పదో తరగతి, 12వ తరగతి మార్కుల పత్రాలు, డిగ్రీ లేదా డిప్లొమా కాలేజీలో అడ్మిషన్ లెటర్/బోనఫైడ్ సర్టిఫికెట్, ఫీజు రిసిప్ట్, పాస్‌పోర్టు ఫొటోలు.

### ప్రేమ్‌జీ ఫౌండేషన్

విప్రో సంస్థ వ్యవస్థాపకుడు అజిమ్ ప్రేమ్‌జీ ఆధ్వర్యంలో 2001లో అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఏర్పాటైంది. దాతృత్వ కార్యక్రమాల ద్వారా దేశాభివృద్ధిలో పాల్పంచుకోవాలనే ఆశయంతో ఏర్పాటు చేసిన లాభాపేక్షలేని సంస్థ ఇది. ఈ ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి తదితర రంగాల్లో సేవలు అందిస్తున్నారు. 'బాలికలు ఉన్నత విద్యను పూర్తి చేసుకోవాలనే లక్ష్యంతో అజిమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్ పూర్తిచేసిన బాలికలు ఈ ఉపకార వేతనం పొందేందుకు అర్హులు. ఉన్నత విద్యను పూర్తిచేసుకోవడంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే బాలికలు అజిమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్ ద్వారా వారు తమ చదువులు కొనసాగిస్తారని ఆశిస్తున్నాం. ఉన్నత విద్యావంతులైన మహిళలు తమ జీవితంలో సాధికారతను సాధించగలరు'అంటారు అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ సీఈవో అనురాగ్ బెహరా.

### ఉన్నత విద్యలో చేరేది మూడొంతులే..

ఆర్థిక సర్వే 2024-25 ప్రకారం దేశంలోని 15 లక్షల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 25 కోట్ల మంది విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో సగం మంది ప్రభుత్వ బడుల్లోనే చదువుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో సగటు చేరికలు (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) 93 శాతం ఉంటే.. ఆరో తరగతికి వచ్చేసరికి అది 77.4 శాతానికి డిపోతోంది. కేవలం 56.2 శాతం మంది మాత్రమే 12వ తరగతి పూర్తి చేసుకోగలుగుతున్నారు. అంతేకాకుండా కేవలం మూడోవంతు మంది కాలేజీ విద్యలో చేరుతున్నారు. కాలేజీల్లో చేరే వారిలో బాలురతో పోలిస్తే బాలికల సంఖ్య తక్కువే. దీనికి ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటుతనం.

### విప్రో సామాజిక బాధ్యత

విప్రో కంపెనీ సామాజిక బాధ్యత కింద భారీ ఎత్తున అనేక కార్యక్రమాలు చేపడుతోంది. విప్రో వార్షిక నివేదిక 2023-24 ప్రకారం.. 2023-24లో ఆ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల కోసం రూ.17,900 కోట్లకుపైగా వెచ్చించింది. దీనిద్వారా విద్య, వైద్యం, డిజిటల్ స్కిల్లింగ్ వంటి అంశాల్లో 17 దేశాల్లోని 45 లక్షల మందికి లబ్ధి చేకూరింది. 2020-21 నుంచి 2023-24 వరకు.. మనదేశంలో విద్యా రంగంలో 29 లక్షల మంది లబ్ధి పొందారు. ఇదే సమయంలో.. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విభాగంలో 38 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది.

# కీలెరిగి వాతపెట్టిన 'సుప్రీం'

యుద్ధంలో ఆయుధాలు మాత్రమే నిర్ణయాత్మక శక్తి కాదు... కోట్లాది పౌరులు ఒక్కటై వినిపించే స్వరం కూడా. కానీ పాకిస్తాన్‌తో తీవ్ర ఘర్షణలు తలెత్తిన వేళ ఆ సమష్టి స్వరానికి అవరోధం కల్పించేలా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి మన నేతల్లో కొందరు దేశాన్ని దిగ్భ్రమ పరిచారు. బహుశా అందుకే కావొచ్చు, కల్నల్ సోఫియా ఖురేషిపై నోరు పారేసుకున్న మధ్యప్రదేశ్ మంత్రి కన్వర్ విజయ్ షా క్షమాపణను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ విషయంలో ఆయనపై దాఖలైన ఎఫ్ఐఆర్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి ఈ నెల 28కల్లా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఐపీఎస్ అధికారులతో ఏర్పాటయ్యే ఈ బృందంలో ఒక మహిళా అధికారి ఉండాలనీ, దానికి ఐజీ ర్యాంకుకు తక్కువకాని అధికారి సారథ్యం వహించాలనీ ఉత్తర్వులిచ్చింది. ఈ తరహా విద్వేష ప్రసంగాలు బీజేపీ నేతల నుంచి మాత్రమే కాదు, కొందరు విపక్ష నేతల నుంచీ వినిపించాయి. చిత్రమేమంటే ఎక్కడా, ఎవరిపైనా పోలీసులు కేసులు పెట్ట లేదు, చర్యలకు సిద్ధపడలేదు. కానీ సాధారణ పౌరులు చిన్నపాటి భిన్నస్వరం వినిపించినా విరు చుకుపడ్డారు. ఇందుకు అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ ఉదంతమే నిదర్శనం. కల్నల్ సోఫియాను కీర్తిస్తున్న బీజేపీ శ్రేణులు విద్వేష ప్రచారానికి బలవుతున్నవారిని ఎందుకు పట్టించుకో రని ఆయన ప్రశ్నించారు. సైన్యాన్నిగానీ, ఆ మహిళా అధికారుల్నిగానీ కించపరచలేదని, బాహాటంగా కనిపిస్తున్న ద్వంద్వ నీతిని ఎత్తిచూపటమే తన ఉద్దేశమని చెప్పినా ఆయన్ను అరెస్టు చేశారు. విజయ్ షాపై మధ్యప్రదేశ్ పోలీసులు సొంతంగా కేసు నమోదు చేయలేదు. అక్కడి హైకోర్టు సుమోటోగా తీసుకుని తక్షణం ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని పోలీసుల్ని ఆదేశించింది. ఆ తర్వాతైనా పోలీసులు సక్రమంగా చర్యలు తీసుకున్నది లేదు. ఎఫ్ఐఆర్ వాలకం గమనించిన హైకోర్టు చీవాట్లు పెట్టాకే వారికి జ్ఞానోదయమైంది. విజయ్ షా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి కాదు. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గం హర్సూద్ నుంచి ఇప్పటికి 8 దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. మంత్రిగా పని చేస్తున్నారు. సంక్షోభ సమయాల్లో సంయమనం పాటించటం చాలా అవసరం. బాధ్యతాయుత స్థానాల్లో వున్నవారు ఆ సంగతి మరిచిపోతున్నారు. విజయ్ షా వ్యాఖ్యల సంగతే తీసుకుంటే ఆయన అన్నది కేవలం కల్నల్ సోఫియా ఖురేషిని మాత్రమే కాదు... ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావన చేసి ఆయనపై సంశయాలు రేకెత్తించే విధంగా మాట్లాడారు. యుద్ధానికి సంబంధించిన వివరాలను వెల్లడించటానికి నియమించిన ఇద్దరు మహిళా ప్రతినిధుల్లో ఒకరైన కల్నల్ సోఫియాను 'ఉగ్ర వాదుల సోదరి'గా అభివర్ణించారు. ఉగ్రవాదులను ఆ వర్గం చేతే దెబ్బకొట్టించటానికి ప్రధాని ఆమెను



తెలివిగా ఎంపిక చేశారన్నట్టు మాట్లాడారు. కల్నల్ సోఫియా నిర్వహించిన మీడియా సమావేశాలను గమనిస్తేనే ఆమె ఎంత సమర్థంగా, చతురతతో ఆ బాధ్యతను నెరవేర్చారో తెలు స్తుంది. గర్వించదగిన నేపథ్యం ఆమెది. దేశంలోని ప్రతి మహిళా స్ఫూర్తిదాయకంగా తీసుకోదగిన చరిత్ర ఆమెది. సైనిక కుటుంబం నుంచి వచ్చి, సైన్యంలో చేరి అందులోని వ్యక్తినే వివాహమాడి ప్రతి స్థాయిలోనూ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ కల్నల్ హోదా వరకూ ఎదిగారు. అటువంటామెను కేవలం ముస్లిం మహిళగా చూశారంటేనే...

విజయ్ షా ఎంత ఉన్మాదపూరితంగా ఆలోచి స్తున్నారో అర్థమవుతోంది. అందుకే ఆయన ప్రసంగం తీరు చూసి దేశం యావత్తూ సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు అనక తప్పలేదు. ఉగ్రస్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తూ దేశమంతా ఒక్కటై ఈ కష్టకాలాన్ని అధిగమించటానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. దాని అర్థం, పర మార్థం విజయ్ షాకు కాస్తయినా అర్థం కాలేదని ఆయన చేసిన వ్యాఖ్యలు, అటు తర్వాత క్షమా పణ చెబుతూ చేసిన ప్రకటన గమనిస్తే తెలుస్తుంది. నోరుజారి తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెబుతున్నానంటే బహుశా కోర్టు చీవాట్లతో సరిపెట్టేదేమో! కానీ అందరి నేతల మాదిరే 'ఎవరి మనోభావాలైనా దెబ్బతినివుంటే...' అంటూ రాగం తీయడంతో వివాదంలో మరింత కూరుకుపోయారు. మంత్రి చెప్పిన క్షమాపణలో చిత్తశుద్ధి లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చేస్తున్నది క్షమించరాని తప్పని ఎటూ తెలియలేదు. కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు పార్టీ అధిష్ఠానం సైతం మందలించినా పునరాలోచన కలగలేదు, పరివర్తన రాలేదు. ఇలాంటివారిని నాలుగ్గోడల మధ్య మందలించటం కాదు... పదవి నుంచి సాగనంపివుంటే అలాంటివారికి అదొక హెచ్చరికగా ఉండేది. దేశ ప్రజలు కొనియాడేవారు. కానీ బీజేపీ ఆ పని చేయలేకపోయింది. సమాజ్‌వాదీ నాయకుడు రాంగోపాల్ యాదవ్ సైతం ఈ మాదిరి వ్యాఖ్యలే చేశారు. వైమానిక దళ అధికారులైన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఎయిర్ మార్షల్ ఏకే భారతిల కులాల ప్రస్తావన చేశారు. బీజేపీకి కల్నల్ సోఫియా మతం తెలిసిందిగానీ ఈ అధికారులిద్దరూ పీడిత కులాలవారని తెలియదని, లేకుంటే వారిపైనా తప్పుడు వ్యాఖ్యనాలు చేసేవారని అన్నారు. ఈ బాపతు నాయకు లంతా మనుషుల్ని ఎంతసేపూ కులమతాల చట్రాల్లో చూస్తూ వారి సేవలనూ, అంకిత భావాన్నీ, సంకల్ప దీక్షనూ మరుగుపరుస్తారు. దేశభక్తి పేరుతో ఉన్మాదాన్నీ, విద్వేషాన్నీ పెంచి పోషిస్తారు. సుప్రీంకోర్టు స్పందించిన తీరు నేతలందరికీ గుణపాఠం కావాలి. సంక్షోభ కాలాల్లో మాత్రమే కాదు... సాధారణ సమయాల్లోనూ జాగ్రత్తగా మాట్లాడాలని తెలుసుకోవాలి.

సూర్య
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# దౌత్యబృందాల్లో రాజకీయం!

## (విశ్లేషణ)

పహల్గాం ఘటన అనంతరం పాకిస్తాన్ భరతం పట్టేందుకు, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ఆ దేశం వైఖరిని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు కదులుతోంది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాక్‌తో వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను తెగతెంపులు చేసుకోవడం, దేశంలో తిష్ఠవేసిన పాకిస్తానీయులను వెనక్కి పంపించడం వంటి చర్యలు చేపడుతూనే దాయాది దేశంలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసింది. ఒకవిధంగా పాకిస్తాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు పావులు కదుపుతోంది. విదేశాలకు ప్రతినిధి బృందాలను పంపించాలని నిర్ణయించడం అందులో భాగమే. వివిధ దేశాలలో ప్రభుత్వాధినేతలను కలసి, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించడంతోపాటు ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ నిర్వాకాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. సుమారు ఎనిమిదిమంది చొప్పున సభ్యులుగల ఈ బృందాలు ఆయా దేశాల రాజధానులకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఒక విధంగా ఉగ్రవాదంపై అలుపెరగని పోరాటం చేస్తున్న భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడంతోపాటు పాక్‌ని ఏకాకిని చేయడం ఈ వ్యూహంలో భాగం. అయితే, అఖిలపక్ష ప్రతినిధి బృందాల రూపకల్పన వివాదాస్పదం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రతినిధి బృందాలలో ఒక దానికి తమ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌ను ఎంపిక చేయడం కాంగ్రెస్‌కు కంటగింపుగా మారింది. వాస్తవానికి విదేశాలకు పంపే ప్రతినిధి బృందాలకోసం పార్టీ నేతల పేర్లు ఇవ్వాలన్న కేంద్రం కోరికపై కాంగ్రెస్ ఎంపిక చేసిన నలుగురిలో శశిథరూర్ పేరు లేదు. ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, సయ్యద్ నసీర్ హుసేన్, అమరీందర్ రజా పేర్లను కాంగ్రెస్ ఇవ్వగా, ఆనంద్ శర్మ ఒక్కరినే పరిగణనలోకి తీసుకున్న కేంద్రం, మిగిలిన ముగ్గురినీ తన ఇచ్ఛమేరకే ఎంపిక చేసింది. దీనినిబట్టి కేంద్రం ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, కంటితుడుపుగా తమను పేర్లు అడిగినట్లు స్పష్టమవుతోందన్న కాంగ్రెస్ విమర్శలో హేతుబద్ధత లేకపోలేదు. అదే సమయంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా, చక్కటి వాగ్ధాటి కలిగిన నేతగా, అంతర్జాతీయ వేదికలపై భారత్ తరఫున తడుముకోకుండా మాట్లాడే తిరుగులేని వక్తగా పేరొందిన శశిథరూర్ పేరును కాంగ్రెస్ ఎందుకు ప్రతిపాదించలేదు? దీనికి కారణాలు లేకపోలేదు. గత కొంతకాలంగా శశిథరూర్ కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉంటూ, బిజెపికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. మోడీ సమర్థుడైన నేత అని, ఆయన నాయకత్వం దేశానికి అవసరమని శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు సహజంగానే కాంగ్రెస్‌కు ఆగ్రహం తెప్పించాయి. దానికితోడు ఇటీవల తిరువనంతపురంలో జరిగిన విజింజం ఓడరేవు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఒకే వేదికపై తాను, శశిథరూర్ పాల్గొనడాన్ని చూసిన కొందరు కాంగ్రెస్ నేతలకు ఇక నిద్రపట్టదంటూ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. ఈ వివాదాలు ఎలా ఉన్నా, అంతర్జాతీయ స్థాయిలో భారత్ వైఖరిని విప్పిచెప్పేందుకు వెళ్లే ప్రతినిధి బృందాలకు దీటైన నేతలను పంపించడం ఆయా పార్టీల బాధ్యత. వాస్తవానికి కాంగ్రెస్ ప్రతిపాదించిన నేతలందరూ సమర్థులే అయినా, వారందరూ సీనియర్ రాజకీయ నేత, రచయిత, మాజీ దౌత్యవేత్త అయిన శశిథరూర్ తరువాతేనని చెప్పవచ్చు. ఆయన ప్రస్తుతం విదేశీ వ్యవహారాల కమిటీకి చైర్మన్ గానూ వ్యవహరిస్తున్నారు. గతంలో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ పదవికి పోటీ పడ్డారనే సంగతి విస్మరించకూడదు.

బిజెపి శశిథరూర్‌ను ఎంపిక చేయడం ద్వారా స్వామికార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా నెరవేర్చుకోగా, కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక చందంగా మారింది. శశిథరూర్ లాంటి ప్రతిభావంతుడిని ఎంపిక చేయకపోవడానికి సరైన కారణాలు చెప్పలేని స్థితిలో ఆ పార్టీ కేంద్రం వైఖరిని తూలనాడటమే పనిగా పెట్టుకుంది. అదే సమయంలో కాంగ్రెస్‌లో ఉండటం వేరు, కాంగ్రెస్‌తో ఉండటం వేరు అంటూ శశిథరూర్‌ను ఉద్దేశించి పార్టీ వ్యాఖ్యలు వాస్తవంగా తోస్తాయి. శశిథరూర్ కాంగ్రెస్‌లో ఉంటూ ఎన్నో పదవులు పొందారు. ఇప్పటికీ పార్టీలో ఆయన కీలకమైన అగ్రనేతల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. అలాంటి వ్యక్తి పార్టీ మారాలని అనుకుంటే, ముసుగులో గుద్దులాటలు దేనికి? హుందాగా తన పదవికి రాజీనామా చేసి, కమలనాథుల పంచన చేరితే కాదనేవారెవరు? దేశప్రతిష్ఠను ఇనుమడింపజేసేందుకు ఉద్దేశించిన అఖిలపక్ష బృందాల ఎంపిక విషయంలో రాజకీయ విభేదాలు, స్వార్థ ప్రయోజనాలు తెరపైకి రావడం గర్హనీయం.

# భారత్-టర్కీ సంబంధాలు.. దశాబ్దాల చరిత్ర, కొత్త ఉద్రిక్తతలు.. ఎందుకిలా..?



భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ శత్రుదేశం పాకిస్తాన్‌కు శక్తివంతమైన డ్రోన్లను అందజేసిన టర్కీ (తుర్కియే)పై భారతీయులందరికీ ఆగ్రహం పెల్లుబుకింది. కోవిడ్-19 సమయంలో వ్యాక్సిన్లు అందజేసినా.. భారీ భూకంపం అతలాకుతలం చేసినప్పుడు అడగకుండానే సహాయం అందజేసినా.. ఏమాత్రం విశ్వాసం చూపని ఆ దేశంపై భారత సమాజం తీవ్రస్థాయిలో మండిపడింది. టర్కీ(తుర్కియే) వ్యవహారశైలి గురించి భారతీయుల్లో చాలా మందికి ఇంకా తెలియని విషయాలు చాలా ఉన్నాయి. కానీ భారత ప్రభుత్వానికి, పాలకులకు ఆ దేశం దుష్ట వైఖరి గురించి ముందు నుంచే తెలుసు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక కూటమి "నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్" లో సభ్యదేశమైన టర్కీ (తుర్కియే)తో భారత్ సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. దశాబ్దాలుగా టర్కీ పాకిస్తాన్‌తో బలమైన సంబంధాలు కలిగిన ఆ దేశం.. కాశ్మీర్ సమస్యపై భారతదేశాన్ని ఇరకాటంలో పడేసే ప్రయత్నమే మొదటి నుంచి చేస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు భారతదేశం గట్టిగా ప్రతిస్పందిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్-టర్కీ సంబంధాల చరిత్రను, ఇటీవలి పరిణామాలను కాస్త లోతుగా విశ్లేషిద్దాం.

చారిత్రాత్మక నేపథ్యం: సద్భావన నుంచి విభేదాల వరకు

పశ్చిమ ఆసియాలో అత్యంత శక్తివంతమైన దేశాలలో టర్కీ ఒకటి. ఇది %చీూుూ% సభ్యదేశం మాత్రమే కాదు.. %వి%1 ట్రిలియన్ డాలర్లకు పైగా %+ఇూ%తో ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే భారత్ మరియు టర్కీ మధ్య సంబంధాలు మొదటి నుంచీ సంక్లిష్టంగానే ఉన్నాయి. 1918లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత, ఓడిపోయిన ఒట్టోమన్ సామ్రాజ్యం కూలిపోయే ప్రమాదంలో పడింది. ఒట్టోమన్ కాలిఫ్ స్థానం ప్రమాదంలో పడింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆధ్యాత్మిక నాయకత్వంగా భావించారు. భారతదేశంలోని ముస్లిం నాయకులు, నాటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మద్దతుతో కాలిఫ్‌ను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం విఫలమైనప్పటికీ, టర్కీలో భారతదేశం పట్ల సద్భావన ఏర్పడేలా చేసింది. అయితే 1947లో భారత్-పాకిస్తాన్ విభజన తర్వాత ఈ సద్భావన పాకిస్తాన్‌కు బదిలీ అయింది తప్ప భారతదేశానికి కాదు. రెండు దేశాల మధ్య రెండు ప్రధాన సమస్యలపై విభేదాలు ఏర్పడ్డాయి: అందులో మొదటిది కోల్డ్ వార్ కాగా.. రెండోది కాశ్మీర్ సమస్య.

కోల్డ్ వార్ %-% వ్యూహాత్మక విభేదాలు

కోల్డ్ వార్ సమయంలో నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అటు అమెరికా, ఇటు సోవియట్ యూనియన్‌లలో ఏదో ఒక పక్షాన చేరకుండా అలీన విధానాన్ని ఎంచుకున్న విషయం తెలిసిందే. అయితే టర్కీ %చీూుూ%లో చేరి, సోవియట్‌లకు వ్యతిరేకంగా అమెరికా మిత్రదేశంగా మారింది. 1955లో మధ్యప్రాచ్యంలో కమ్యూనిజాన్ని ఎదుర్కోవడానికి ఏర్పాటైన బాగ్దాద్ ఒడంబడికలో టర్కీ, పాకిస్తాన్ రెండూ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఇది భారతదేశాన్ని ఆందోళనకు గురిచేసింది. 1954లో టర్కీ పాకిస్తాన్‌తో ఒక ముఖ్యమైన రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ తర్వాత నుంచి పాకిస్తాన్‌తో టర్కీ మరింత సన్నిహితంగా వ్యవహరించడం మొదలుపెట్టింది. భారతదేశం ఆ దేశంతో సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాలు చేసినప్పటికీ ఆశించినట్టుగా ముందుకు సాగలేదు.

కాశ్మీర్ సమస్య: సంబంధాలలో మరో అడ్డంకి

పాకిస్తాన్‌తో టర్కీ సన్నిహితంగా మారడంతో, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం ప్రారంభించింది. 1965, 1971 భారత్-పాక్ యుద్ధాలలో టర్కీ పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చింది. దీనికి ప్రతిగా, భారతదేశం టర్కీతో సరిహద్దు వివాదం కలిగిన సైప్రస్‌కు మద్దతు ఇవ్వడం ప్రారంభించింది. 1986లో కోల్డ్ వార్ ముగియడంతో పరిస్థితులు కొంత మారాయి. టర్కీ మధ్యవర్తి ప్రధాని తుర్గుత్ ఓజల్ భారతదేశాన్ని సందర్శించి, సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు. ఓజల్ నాటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ కాశ్మీర్, సైప్రస్ సమస్యలపై ఉద్రిక్తతలను నివారించడానికి అంగీకరించారు. దీంతో రెండు దేశాలు ఆర్థిక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి.

సంబంధాలలో హెచ్చుతగ్గులు

1991లో టర్కీ ఆర్గనైజేషన్ ఫర్ ఇస్లామిక్ కోఆపరేషన్ వేదికపై కాశ్మీర్ సమస్యను లేవనెత్తడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, సంబంధాలు కొంత మెరుగుపడ్డాయి. 2000లో టర్కీ ప్రధాని బులెంట్ ఎసెవిట్ భారతదేశాన్ని సందర్శించారు. టర్కీ విశ్లేషకుడు సెల్కుక్ కోలాకోగ్లు ప్రకారం, ఎసెవిట్ "ప్రో-ఇండియా" నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. ఎసెవిట్ కాశ్మీర్ సమస్యపై తటస్థ వైఖరి తీసుకున్నారు. పాకిస్తాన్ సైనిక నియంత పర్వేజ్ ముషారఫ్‌తో పెద్దగా సంబంధాలు పెట్టుకోలేదు. దీంతో భారత్-టర్కీ సంబంధాలు కాస్త మెరుగుపడ్డాయి. 2003లో భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి టర్కీని సందర్శించారు. అయితే ఈ మెరుగుదల ఎక్కువ కాలం నిలవలేదు. 2003లో రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ టర్కీ ప్రధానిగా ఎన్నికైన తర్వాత, ఆయన ప్రభుత్వం మొదట భారతదేశంతో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించింది. 2008లో ఎర్డోగాన్ భారతదేశాన్ని సందర్శించారు. కానీ 2008 తర్వాత ఎర్డోగాన్ టర్కీని పాకిస్తాన్‌తో మరింత సన్నిహితం చేశారు. టర్కీ ఇస్లామిక్ దేశాలతో సహకరించాలని ఆయన విశ్వసించారు. దీనితో టర్కీ కాశ్మీర్ సమస్యపై గట్టి వైఖరి తీసుకుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ సమస్యను లేవనెత్తింది. పాకిస్తాన్‌తో రక్షణ సంబంధాలు కూడా విస్తరించాయి. మిస్సైల్స్, సబ్‌మెరైన్స్, డ్రోన్‌లలో సహకారం పెరిగింది. 2017లో ఎర్డోగాన్ భారతదేశాన్ని సందర్శించినప్పటికీ సంబంధాలు మెరుగుపడలేదు.

ఇటీవలి ఉద్రిక్తతలు: కాశ్మీర్, ఆపరేషన్ సింధూర్

2019లో భారతదేశం కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత, టర్కీ ఐక్యరాష్ట్ర సమితిలో ఈ సమస్యను లేవనెత్తడం ద్వారా భారతదేశాన్ని కలవరపరిచింది. ఈ వ్యాఖ్యల కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టర్కీ సందర్శనను రద్దు చేసుకున్నారు. తాజాగా ఈ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్న భారతదేశం.. "ఆపరేషన్ సిందూర్" పేరుతో చేపట్టిన చర్యను టర్కీ ఖండించింది. అంతేకాక భారత సైన్యం వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఆపరేషన్‌లలో టర్కీ తమ డ్రోన్లను పాకిస్తాన్‌కు అందజేసి, భారత్‌పై దాడులకు ఉపయోగించింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారతదేశం టర్కీతో కొన్ని విద్యా, వ్యాపార సంబంధాలను తెంచుకుంది. టర్కీ వస్తువులను, ఆ దేశంలో పర్యాటకాన్ని బహిష్కరించాలని పిలుపులు పెరుగుతున్నాయి. అదేవిధంగా భారతదేశం టర్కీ ప్రాంతీయ ప్రత్యర్థులైన గ్రీస్, ఆర్మేనియా, సైప్రస్‌తో సంబంధాలను బలోపేతం చేసింది. ఆర్మేనియాకు రాకెట్ లాంచర్లు, వెపన్ లొకేటింగ్ రాడార్లు, ఆర్టిలరీ సిస్టమ్స్ సరఫరా చేయడం ద్వారా భారతదేశం టర్కీకి సవాలు విసిరింది. ఇది టర్కీని అసంతృప్తికి గురిచేసింది.

భవిష్యత్ దిశ: సంబంధాలు మరింత దిగజారే అవకాశం

టర్కీ కాశ్మీర్, పాకిస్తాన్‌పై తన విధానాన్ని సవరించుకోకపోతే, భారత్-టర్కీ సంబంధాలు భవిష్యత్తులో మెరుగుపడే అవకాశాలు ఏమాత్రం లేవు. ఈ ఉద్రిక్తతలు భారతదేశ భౌగోళిక రాజకీయ వ్యూహంపై ప్రభావం చూపనున్నాయి. అలాగే టర్కీ ప్రాంతీయ ప్రత్యర్థులకు సహకారం అందించడం ద్వారా భారతదేశం ఈ సవాలును ఎదుర్కోవడానికి సన్నద్ధమవుతోందని అర్థం చేసుకోవచ్చు.

# ఇజ్రాయిల్‌కు వార్నింగ్ ఇచ్చిన ఆ మూడు దేశాలు..! గాజాపై దాడులు కొనసాగిస్తే..



ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాపై తమ దేశం పూర్తి నియంత్రణ కలిగి ఉంటుందని ప్రకటన చేసిన తర్వాత ఓ మూడు దేశాలు ఇజ్రాయిల్‌కు వార్నింగ్ ఇచ్చాయి. పైగా ఈ వార్నింగ్ ఇచ్చింది ఎవరో కాదు.. ఇజ్రాయిల్‌కు మిత్రదేశాలే. పాలస్తీనా భూభాగంలో మానవతా సహాయంపై దిగ్బంధన విధించడంపై కెనడా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ ఒక సంయుక్త ప్రకటనలో ఇజ్రాయిల్ తన దాడులను విస్తరించడాన్ని విమర్శించారు. గాజాలో పరిస్థితులను సహించరానివి అని పేర్కొన్నారు. ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తే.. కచ్చితంగా కఠినమైన ప్రతిస్పందన ఉంటుందని వారు హెచ్చరించారు. "నెతన్యాహు ప్రభుత్వం ఈ దారుణమైన చర్యలను కొనసాగిస్తుంటే మేం చూస్తూ ఊరుకోం. ఇజ్రాయిల్ సైనిక దాడిని నిలిపివేయకపోతే, మానవతా సహాయంపై దాని ఆంక్షలను ఎత్తివేయకపోతే, ప్రతిస్పందనగా మేం మరిన్ని నిర్దిష్ట చర్యలు తీసుకుంటాం" అని మూడు మిత్రదేశ ప్రభుత్వాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. అయితే ఇజ్రాయిల్‌పై ఎలాంటి చర్య తీసుకుంటారనేది మాత్రం మూడు దేశాలు పేర్కొనలేదు. కానీ "రెండు దేశాల పరిష్కారాన్ని సాధించడంలో పాలస్తీనా రాజ్యాన్ని ఒక సహకారంగా గుర్తించడానికి మేం కట్టుబడి ఉన్నాం, ఈ లక్ష్యంతో ఇతరులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశాయి. ఈ ప్రకటన బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాతో సహా 22 దేశాలు ఇజ్రాయిల్ వెంటనే గాజాలోకి పూర్తి సహాయాన్ని పునఃప్రారంభించడానికి అనుమతించాలని డిమాండ్ చేయడం చేశాయి. పౌర జనాభాకు అవసరమైన మానవతా సహాయం నిరాకరించడం ఆమోదయోగ్యం కాదు. అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించే ప్రమాదం ఉంది అని ఆ దేశాలు పేర్కొన్నాయి. శాశ్వతంగా, బలవంతంగా స్థానభ్రంశం చెందడం అనేది అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించడమే అని ఆయా దేశాల నాయకులు అన్నారు.

ఇజ్రాయిల్ ఎదురుదాడి..

కానీ నెతన్యాహు ఆ మూడు దేశాలను విమర్శించారు. వారి ఉమ్మడి ప్రకటన గాజా యుద్ధంలో హమాస్‌కు భారీ బహుమతి అని అన్నారు. మార్చి 2 నుండి ఇజ్రాయిల్ గాజాను పూర్తిగా సహాయ దిగ్బంధనంలో ఉంచింది. కానీ సోమవారం పరిమిత సంఖ్యలో సరఫరా ట్రక్కులను అనుమతిస్తామని ప్రకటించింది. "మన సరిహద్దులోని హమాస్ ఉగ్రవాదులను నాశనం చేసే ముందు మన మనుగడ కోసం రక్షణాత్మక యుద్ధాన్ని ముగించాలని ఇజ్రాయిల్‌ను కోరడం ద్వారా పాలస్తీనా రాజ్యాన్ని డిమాండ్ చేస్తూ.. లండన్, ఒట్టావా, పారిస్‌లోని నాయకులు అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన జాతి విధ్వంసక దాడికి భారీ బహుమతిని అందిస్తున్నారు. అదే సమయంలో మరిన్ని దురాగతాలను ఆహ్వానిస్తున్నారు" అని నెతన్యాహు విమర్శించారు.

# ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు భారత బృందం.. కాంగ్రెస్ సిఫారసులో కనిపించని శశిథరూర్ పేరు!



పాకిస్తాన్ ఉగ్రవాదంపై ప్రపంచానికి వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక బృందాన్ని పంపుతుంటే, కాంగ్రెస్‌లో మాత్రం పైకి కనిపించని రాజకీయం మొదలైంది. పేర్ల మీద కాంగ్రెస్ నేరుగా విమర్శలు చేయడం లేదుగానీ, పరోక్షంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. తమ పార్టీకి చెందిన నలుగురు ఎంపీల పేర్లను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కోరారని జైరామ్ రమేష్ వెల్లడించారు. అయితే, తమ పార్టీ ఈ నలుగురి పేర్లను పంపిందని, ఆయన చేసిన ట్వీట్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రవాదానికి సంబంధించి పాకిస్తాన్‌ను అంతర్జాతీయ స్థాయిలో బహిర్గతం చేయడానికి, కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని విదేశాలకు పంపాలని నిర్ణయించింది. మే నెలాఖరులో, ఈ ప్రతినిధి బృందం వివిధ దేశాలను సందర్శించి, భారతదేశ దృక్కోణాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ప్రతినిధి బృందంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ను చేర్చింది కేంద్ర ప్రభుత్వ. కానీ కాంగ్రెస్ పార్టీ పంపిన జాబితాలో ఆయన పేరు కనిపించకపోవడం విశేషం. అసలే ఈ మధ్య శశిథరూర్‌కు, బీజేపీకి దూరం తగ్గుతోందని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో థరూర్‌కు పెద్దగా ప్రియారటీ లేదని పొలిటికల్ సర్కిల్స్‌లో కథలు చక్కర్లు కొడుతున్నాయి. పార్టీ శ్రేణికి వ్యతిరేకంగా చేసిన ప్రకటనల కారణంగా థరూర్ ఇటీవలి కాలంలో వివాదాల్లో ఉన్నారు. అప్పటి నుంచి పార్టీ హైకమాండ్ థరూర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆయన పేరును పార్టీ నుంచి తొలగించాలని చాలా మంది నాయకులు హైకమాండ్‌ను కోరారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రభుత్వం థరూర్‌ను పంపడానికి ప్రతిపాదించింది, దీనిపై కాంగ్రెస్ సభ్యులను ఎంపిక చేయడం తమ నిర్ణయం అని, దానిని పార్టీ నాయకత్వం నిర్ణయిస్తుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జైరామ్ ట్వీట్ చేయగానే, శశిథరూర్ కూడా ట్వీట్ చేశారు. అత్యంత కీలకమైన క్షణాల్లో భారతదేశం ఐక్యంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఉగ్రవాదం పట్ల శూన్య సహనం అనే ఉమ్మడి సందేశాన్ని తీసుకువెళ్లడానికి ఏడు అఖిలపక్ష ప్రతినిధుల బృందాలు త్వరలో కీలక భాగస్వామి దేశాలను సందర్శించనున్నాయి. రాజకీయాలకు అతీతంగా, విభేదాలకు అతీతంగా జాతీయ ఐక్యతకు శక్తివంతమైన ప్రతిబింబించనుంది. ప్రభుత్వంలో కాంగ్రెస్ నుంచి శశి థరూర్, బీజేపీ నుంచి రవిశంకర్ ప్రసాద్, బైజయంత్ పాండా, శరద్ పవార్ ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నుంచి శ్రీకాంత్ షిండే, డీఎంకే నుంచి కనిమొళి, జేడీయూ నుంచి సంజయ్ కుమార్ ఝా ఉన్నారు. కాగా, అఖిలపక్షానికి నేతృత్వం వహించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ట్వీట్ చేశారు. జాతి ప్రయోజనాలు ముఖ్యం ఉన్నప్పుడు.. నా సేవలు అవసరం అనుకున్నప్పుడు వెనక్కి తగ్గనంటూ శశిథరూర్ ఒక పోస్ట్ పెట్టారు. జై హిందూ అంటూ థరూర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే, ఈ ప్రభుత్వ ప్రతినిధి బృందంలో దాదాపు 40 మంది ఎంపీలు ఉన్నారు. వారిని ఏడు ప్రాంతీయ గ్రూపులుగా విభజించనున్నారు. ప్రతి బృందంలో 7-8 మంది సభ్యులు ఉంటారు. మే 22-23 నుండి 10 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఐదు దేశాలను సందర్శిస్తారని భావిస్తున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ఒక అధికారి కూడా ప్రతినిధి బృందంతోపాటు వస్తారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మొత్తమ్మీద ఈ అఖిలపక్షం ఎపిసోడ్‌లో అటు కాంగ్రెస్‌గానీ, ఇటు శశిథరూర్‌గానీ, ఎక్కడా బయటకు విమర్శనాత్మకంగా మాట్లాడటం లేదు. అయితే నర్మగర్భంగా మాత్రం తాము చెప్పదలచుకున్నది రెండువైపుల నుంచి నేతలు చెబుతున్నారు.

# సినిమా చిత్రం

## స్పై యూనివర్స్ ప్యాక్ రిపీట్.. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో?




యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఆ యూనివర్స్ నుంచి ఇప్పటికే పలు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించాయి. ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3.. స్పై యూనివర్స్ లో భాగంగా రూపొంది మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు యష్ స్పై యూనివర్స్ లో భాగంగా వార్-2 సినిమా థియేటర్స్ లో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. బాలీవుడ్ ప్రముఖ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. నటించిన ఆ మూవీ ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తవ్వగా.. మేకర్స్ తాజాగా టీజర్ ను రిలీజ్ చేశారు. టీజర్ లో మన తారక్ పవర్ ఫుల్ గా కనిపించారు. నా గురించి తెలియదేమో.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. గెట్ రెడీ ఫర్ ద వార్ అంటూ ఎన్టీఆర్ చెబ్బుతున్న డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలతో టీజర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాపై ఓ రేంజ్ లో అంచనాలు పెంచుతోంది. ఒక్కసారిగా అందరి దృష్టిని సినిమా వైపు తిప్పుకుంది టీజర్. అదే సమయంలో సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. స్పై యూనివర్స్ స్టారర్ ప్యాక్ మరోసారి రిపీట్ అయిందని నెటిజన్లు చెబుతున్నారు. సాధారణంగా యష్ స్పై యూనివర్స్ లోని సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. ఇద్దరూ స్టార్ నటులు లీడ్ రోల్స్ పోషిస్తారు. హీరోయిన్ బికినీ సీన్, బ్రిడ్జ్ పై నుంచి రైలుపైకి దూకే సీన్ కచ్చితంగా ఉంటాయి. ఇద్దరు నటులు పారాచూట్‌లతో విమా నం నుండి దూకే సన్నివేశంతోపాటు గాలిలోకి దూకి ఒకరి ముఖాలు ఒకరు చూసుకునే సీన్ కంపల్సరీగా ఉంటుంది. ఇప్పుడు వార్-2లో ఆ సీన్స్ అన్నీ ఉండనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. హృతిక్ రోషన్ తోపాటు జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరూ స్టార్ నటులే. కాబట్టి మళ్లీ స్టారర్ ప్యాక్ రిపీట్ అయినట్లు ఉంది. ఇంతకుముందు స్పై యూనివర్స్ లో వచ్చిన పఠాన్, టైగర్ 3, వార్ లో కూడా సేమ్ సీన్స్ ఉన్నాయి. త్వరలోనే యూనివర్స్ నుంచి ఆల్ఫా మూవీ రానుంది. అందులో కూడా తమ స్టారర్ ప్యాక్ ను మేకర్స్ రిపీట్ చేస్తారేమో చూడాలి. మరి ఇప్పటికే వచ్చిన మూవీస్ హిట్ అవ్వగా.. ఇప్పుడు వార్-2ను ఆడియన్స్ ఎలా ఆదరిస్తారన్నది హాట్ టాపిక్. మరేం జరుగుతుందో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

## లాడెన్ డాక్యు సిరీస్ ఇన్‌స్టంట్ హిట్ కారణం?




ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలన్నది భారతీయుల నినాదం. దీనిని ప్రతిబింబిస్తూ, ఇటీవల ఆపరేషన్ సిందూర్ ని చేపట్టి దాదాపు 100 మంది కఠోరమైన పాకిస్తానీ ఉగ్రవాదుల్ని మట్టుపెట్టింది భారతీయ సైన్యం. ఉగ్రవాదులకు ఉగ్రవాద దేశాలకు తాము వ్యతిరేకం అని చెప్పుకునే అగ్రరాజ్యం అమెరికా కూడా ఆపరేషన్ సిందూర్ దెబ్బకు గడగడలాడింది. అమెరికా ఇంతకుముందు ఒసామా బిన్ లాడెన్ లాంటి కరుడుగట్టిన ఉగ్రవాదిని వెంటాడి వేటాడి చంపిన సంగతి తెలిసిందే. తమ దేశ విమానాశ్రయాల్లో ముస్లిములను ప్రత్యేకంగా స్క్రుటినీ చేసే అమెరికా, ఇప్పుడు ముష్కర ఉగ్ర దేశం పాకిస్తాన్ కి అండగా నిలుస్తూ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. దీనిపై భారత్ లోలోన మరుగుతోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో, ఇండియా- పాక్ వార్ జరుగుతున్న సమయంలో ఒసామా బిన్ లాడెన్ వేట ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీ సిరీస్ %-%అమెరికన్ మ్యాన్‌హంట్: ఒసామా బిన్ లాడెన్%-% నెట్ ఫ్లిక్స్ లో విడుదలైంది. ఈ సిరీస్ ఇండియాలో ఇన్ స్టంట్ హిట్ అయింది. ఓవైపు వార్ జరుగుతుండగా, లాడెన్ సిరీస్ ని చూసేందుకు భారతీయులు అమితాసక్తిని కనబరిచారు. అయితే ఈ వెబ్ సిరీస్ చూస్తున్నంత సేపు అమెరికాను ముప్పు తిప్పలు పెట్టిన ఉగ్రవాది లాడెన్ భారతీయులకు హీరోగానే కనిపించాడు. ఉగ్రమూకల్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కి మద్దతునిస్తున్న అమెరికా కచ్చితంగా విలన్ లాగే కనిపిస్తోంది. అమెరికాలోని భారతీయుల్ని పదే పదే హింసిస్తున్న అధ్యక్షుడు ట్రంప్ కూడా మరో ఉగ్రవాదిలాగే కనిపిస్తున్నాడు. అందువల్ల కూడా లాడెన్ హీరో అయ్యాడు. అతడు 9/11 దాడులతో అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ని కుప్పకూల్చడం ద్వారా ప్రతీకారం తీర్చుకున్నాడు. అయితే ఇలాంటి ఉగ్రదాడులను ఎప్పుడూ వ్యతిరేకించే భారత్ సైతం ఇప్పుడు అమెరికా చర్యలను హర్షించలేని పరిస్థితి. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ అధ్యక్షుడు అశ్రఫ్ కంటే కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమాదకరంగా కనిపిస్తున్నాడని విశ్లేషిస్తున్నారు. ట్రంప్ వల్ల భారతదేశానికి కలిగే నష్టం ఉగ్రదాడిని మించినది అని కూడా విశ్లేషిస్తున్నారు. ఈ సమయంలో అమెరికా దూకుడుకు ముకుతాడు వేసేందుకు తిరిగి ఇండియా సరైన ప్రణాళికతో ముందుకు రావాల్సి ఉంటుంది. ఇండియా- పాక్ యుద్ధం సమయంలో లాడెన్ డాక్యు సిరీస్ ని రిలీజ్ చేయడంలో నెట్ ఫ్లిక్స్ టైమింగుని కొనియాడకుండా ఉండలేం. ఈ సిరీస్ పుణ్యమా అని భారతదేశంతో అమెరికా స్నేహం ఎలాంటిదో కూడా బయటపడింది. ఇప్పుడు భారత్ విశ్లేషించుకునే పనిలో పడింది.

## పోస్టర్‌తోనే సునామీ సృష్టించిన ఎన్టీఆర్




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ ఏమేం వస్తాయా అని ఎదురుచూస్తున్న తారక్ ఫ్యాన్స్ కు ముందుగా ఎన్టీఆర్‌నీల్ సినిమా నుంచి ఓ పోస్టర్ వచ్చింది. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి చిత్ర యూనిట్ ఓ పవర్‌ఫుల్ స్టిల్ ను రిలీజ్ చేస్తూ ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ ను తెలియచేసింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేయబోతున్నాడని ముందు నుంచి చెప్తూనే వస్తున్నారు. ఎన్టీఆర్ నీల్ సినిమాలో ఫ్యాన్స్ కు గూస్‌బంప్స్ ఇచ్చే ఎలిమెంట్స్ చాలానే ఉండనున్నాయని కూడా మేకర్స్ ఇప్పటికే చెప్పారు. ఇక పోస్టర్ విషయానికొస్తే ఇందులో ఎన్టీఆర్ బ్లాక్ అండ్ బ్లాక్ ట్రాక్ సూట్ లో చాలా సన్నగా మునుపెన్నడూ లేనంత స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రను నీల్ నెక్ట్స్ లెవెల్ లో డిజైన్ చేశాడని, ఎన్టీఆర్ ను నీల్ సరికొత్తగా ప్రెజెంట్ చేయబోతున్నాడని రిలీజ్ చేసిన పోస్టర్ మరియు చిత్ర యూనిట్ చెప్తున్న దాన్ని బట్టి అర్థమవుతుంది. వాస్తవానికి మేకర్స్ ఈ సినిమా నుంచి ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ముందుగా గ్లింప్స్ ను రిలీజ్ చేద్దామను కున్నారు కానీ తర్వాత ఎన్టీఆర్ బాలీవుడ్ లో హృతిక్ రోషన్ తో కలిసి నటించిన వార్2 సినిమా నుంచి గ్లింప్స్ రిలీజవుతున్న సందర్భంగా దీన్ని వాయిదా వేశారు. వార్2 నుంచి గ్లింప్స్ లేకపోతే ఎన్టీఆర్ నీల్ సినిమా నుంచి గ్లింప్స్ ను రిలీజ్ చేయాలని ఎప్పుడో నీల్ ప్లాన్ చేసుకుని ఓ వీడియోను కూడా కట్ చేయించారని టాక్ వినిపించింది. రీసెంట్ గానే కర్ణాటకలోని మంగుళూరు దగ్గర ఓ కీలక షెడ్యూల్ ను పూర్తి చేసుకున్న ఎన్టీఆర్‌నీల్ సినిమా వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటూ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన తర్వాతి షెడ్యూల్ మొదలుకానుంది.




## సింపుల్ ఫ్రాక్‌లో గుండెలు మరిగిస్తోంది

ఒకే ఒక్క పేరు.. ఇప్పుడు అన్ని ఇండస్ట్రీలను మరిగిస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్ని చోట్లా ఈ నామధేయమే పదే పదే వినిపిస్తోంది. అంతగా తన ప్రతిభ, డ్యాన్సులతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ పేరు శ్రీలీల. ఒక తెలుగమ్మాయి ఈ స్థాయిలో దూసుకెళ్లడం అన్నది మునుపెన్నడూ లేదు. కెరీర్ ప్రారంభించిన చాలా తక్కువ సమయంలో స్టార్ దమ్ అందుకున్న ఏకైక తెలుగు బ్యూటీగా గొప్ప గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ సరసన రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తోంది. ఆషిఖి ఫ్రాంచైజీ సినిమా కాదు కానీ, ఇంచుమించు అదే షేడ్స్ తో కొత్త కథలో నటిస్తోందని కథనాలొచ్చాయి. శ్రీలీలకు ఇది బాలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా మారుతుందని కూడా అంచనా వేస్తున్నారు. మొదటి సినిమా సెట్స్ లో ఉండగానే, బాలీవుడ్ లో మరో సినిమాకి సంతకం చేసిందని కథనాలొచ్చాయి. మాస్ జాతర, పరాశక్తి, లెనిన్ అనే మూడు చిత్రాల్లోను నటిస్తోంది. మరోవైపు సోషల్ మీడియా ఫోటోషూట్లు, మ్యాగజైన్ కవర్ షూట్లతోను శ్రీలీల దూసుకెళుతోంది. తాజాగా %-%ఓపెన్ మ్యాగజైన్%-% శ్రీలీల ముఖ చిత్రంతో ఒక కథనాన్ని ప్రచురించింది.
ఈ ఫోటోషూట్ లో శ్రీలీల స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేసింది. సింపుల్ ఫ్రాక్ లో ఈ బ్యూటీ కట్టి పడేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ నుంచి యూనిక్ ఫోటోగ్రాఫ్ వైరల్ గా మారుతోంది.

## బికినీలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్..





సోషల మీడియా ప్రపంచంలోకి అడుగుపెట్టిన ప్రతి సెలెబ్రిటీ తన ఫోటోలతో నెట్టింట్లో ట్రెండ్ అవుతుంటారు. అలాంటి వారిలో టాప్ లిస్ట్‌లో నిలిచే పేరు పూజా హెగ్డే. ఎప్పుడూ గ్లామర్ గౌన్లు, ట్రెండీ డ్రెస్సులతో అభిమానులని మెస్మరైజ్ చేసే పూజా.. ఇప్పుడు చీరకట్టులో ఎంతో డిఫరెంట్‌గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తాజాగా పూజా హెగ్డే షేర్ చేసిన ఫొటోషూట్ లో ఆమె నీలం రంగు చీరను ధరించి పక్కకు కూర్చొని పుస్తకం చదువుతూ కనిపించింది. ఈ వింటేజ్ క్లాసిక్ స్టైల్‌లో పూజా మోడ్రన్ లుక్‌కు పూర్తిగా భిన్నంగా కనిపించింది. చీరలో ఆమె గ్లో, ఆమె చూపులో ఆ డెప్త్.. అన్నీ కలిపి వింటేజ్ ఫిల్మ్ స్టిల్‌లా చూపిస్తున్నాయి. ఆమె హెయిర్ స్టైల్, జ్యెలరీ కూడా సంప్రదాయాన్ని చూపిస్తూ, అద్భుతంగా కలిపాయి. పూజా హెగ్డే కెరీర్ గురించి చెప్పాలంటే.. మోడలింగ్‌తో కెరీర్ మొదలుపెట్టి తమిళ సినిమా ద్వారా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో 'ఒక లైలా కోసం', 'ముకుంద' వంటి సినిమాల్లో కనిపించి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'దువ్వాడ జగన్నాథం', 'అల వైకుంఠపురములో', 'అరవింద సమేత' వంటి సూపర్ హిట్ సినిమాలతో తనను హీరోయిన్ గా నిలబెట్టుకుంది. తెలుగుతో పాటు హిందీ సినిమాల్లో కూడా పూజా కెరీర్ నిర్మాణం జరుపుతోంది. బాలీవుడ్‌లో 'హౌస్‌ఫుల్ 4', 'సర్కస్' లాంటి సినిమాల్లో నటించింది. అయితే కొంతకాలంగా ఆమెకు సరైన బ్రేక్ లేకపోవడంతో, కథలు ఎంపికలో కాస్త జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పూజా కొన్ని తమిళ, హిందీ ప్రాజెక్టులతో పాటు ఓ భారీ వెబ్‌సిరీస్‌కూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో గ్లామర్ షూట్లు కాకుండా ఇలాంటి క్లాసిక్ లుక్స్ షేర్ చేస్తూ పూజా ట్రెండ్ మార్చాలని చూస్తోంది. ఆమె చీరలుక్‌కి నెటిజన్ల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు బికినీ లో కూడా పూజా మెస్మరైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక"బికినిలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్" అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు.



## తమ్ముడుకి దిల్ రాజు మెరుగులు..!



దిల్ రాజు బ్యానర్ నుంచి ఒక సినిమా వస్తుంది అంటే ఆ సినిమాకు అన్నీ తానై చూసుకుంటాడు దిల్ రాజు. కథ విని ఓకే చేసినప్పటి నుంచి షూటింగ్ లో ప్రతిదీ ప్రత్యేకంగా చూస్తాడు. అంతేకాదు సినిమా అవుట్ పుట్ ని కూడా అంచనా వేస్తాడు. ఎడిటింగ్ రూం లో ఫైనల్ మిక్సింగ్ లో రిలీజ్ ముందు ప్రమోషన్స్ ఇలా దిల్ రాజు అంటే నిర్మాతగా కాదు సినిమాకు అన్ని క్రాఫ్ట్స్ లో పనిచేసే ఒక టెక్నీషియన్ గా ఉంటాడు. ఎందుకంటే డబ్బులు పెట్టేది తనే కాబట్టి ఆయన అంత జాగ్రత్త పడటంలో తప్పులేదు. ప్రస్తుతం దిల్ రాజు బ్యానర్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ సినిమాలు వస్తున్నాయి. అందులో నితిన్ హీరోగా వస్తున్న తమ్ముడు కూడా ఉంది. దిల్ రాజు బ్యానర్ లో ఆస్థాన దర్శకుడు అయిన వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తమ్ముడు సినిమా వస్తుంది. ఈ సినిమా విషయంలో దిల్ రాజు చాలా నమ్మకంగా ఉన్నాడు. సినిమాలో నితిన్ తో పాటు ఒకప్పటి హీరోయిన్ లయ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. సినిమాలో మేజర్ హైలెట్స్ లో ఆమె రోల్ కూడా ఒకటని అంటున్నారు. తమ్ముడు సినిమా నుంచి రీసెంట్ గా ఒక స్పెషల్ టీజర్ రిలీజైంది. అందులో పాత్రలను పరిచయం చేసి సినిమా ఎలా ఉండబోతుందో అని రుచి చూపించారు. ఐతే దిల్ రాజు ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. సినిమా దాదాపు పూర్తి కాగా దిల్ రాజు తుది మెరుగులు దిద్దుతున్నారని తెలుస్తుంది. నితిన్ ఈమధ్య సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి కాబట్టి తమ్ముడు సినిమాతో అతనికి హిట్ ఇవ్వాలని చూస్తున్నాడు దిల్ రాజు. అందులో భాగంగానే సినిమాని ప్రత్యేక శ్రద్ధతో తెరకెక్కిస్తున్నారట. నితిన్ కూడా తమ్ముడు సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది. ఇదే కాదు నితిన్ నెక్ట్స్ వేణు డైరెక్షన్ లో చేస్తున్న ఎల్లమ్మ సినిమా కూడా దిల్ రాజు నిర్మాణంలోనే వస్తుంది. సో తమ్ముడు హిట్ ఆ సినిమా మీద కూడా ఇంపాక్ట్ కలిగిస్తుంది కాబట్టి ముందు రిలీజ్ కాబోతున్న తమ్ముడు సినిమా మీద దిల్ రాజు స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. మరి ఫైనల్ గా ఈ తమ్ముడు ఏం చేస్తాడో చూడాలి.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.saisuryaadaily @gmail.com